మే 2021 ● ₹ 15

# సరస సలిల

Saras Salil
రాజకీయ సామాజిక మాసపత్రిక

## ఎక్స్‌పోజర్ గాలిలో ఎత్తి వేయగలదు - గుల్కీ జోషీ

## ముక్తార్ అన్సారీ ప్రభుత్వ పట్టులో బాహుబలి



సబ్ స్క్రైబ్ చేయడానికి 7093990343 నెంబర్ కు మెసేజ్
చేయండి. లేదా delhipress.in చూడండి.
తదుపరి 'ఇ-సంచిక ఉచితం' గా పొందేందుకు పై నెంబర్ కు మెసేజ్ చేయండి.

# HAEMOCAL®

Delicious Taste

SUNCARE
A WHO GMP COMPANY
SURE SAFE SECURE

## గ్లూకోజ్ నిండిన ఐరన్ టానిక్



ఆకలి లేకపోవటం | ఎనీమియా (శరీరంలో రక్తం తక్కువగా ఉండటం) | తల తిరగటం | బలహీనత




మీ జీవితాన్ని ఐరన్ & ఫోలిక్ యాసిడ్‌తో రీఛార్జ్ చేసుకోండి. పిల్లల్లో ఎదుగుదల, ప్రెగ్నెన్సీ & రుతుస్రావం సమయంలో ఐరన్ కొరతకు హెమోకాల్ కచ్చితమైన పరిష్కారం. ఇది రక్తంలో ఆర్‌బీసీ సంఖ్యను పెంచి బలహీనత & అలసట లేకుండా చేస్తుంది. గ్లూకోజ్ నిండిన దీని ఆరెంజ్ ఫ్లేవర్ అత్యంత రుచికరంగా ఉంటుంది.

# STOMAFIT®

లిక్విడ్ & ట్యాబ్లెట్స్




## మీ పొట్టను ఫిట్‌గా & ఆరోగ్యంగా ఉంచుతుంది.

హైపర్ ఎసిడిటీ, హార్ట్‌బర్న్, వికారం, డయేరియా, మలబద్ధకం, తేన్పులు, అజీర్తి, జీర్ణ సంబంధిత గుండె నొప్పి , ఇలాంటి లక్షణాలతో పొట్టలో అసౌకర్యంగా ఉన్నప్పుడు వాడండి.

మెంథాల్ & థైమోల్‌ల సుగుణాలతో నిండినవి.

SCAN TO BUY HAEMOCAL

Please contact for more information:
**SUNCARE FORMULATIONS PVT. LTD.**
Ph.: 8447977889/ 999, 011-46108735, Mail: info@stomafit.com
Available on all major Online Pharmacies

SCAN TO BUY STOMAFIT

(రాజకీయ, సామాజిక మాసపత్రిక)

వ్యవస్థాపకులు
విశ్వనాథ్ *(1917-2002)*

మే 2021 సంచిక - 289

Saras Salil (Telugu) May 2021

ఎడిటర్ & పబ్లిషర్ పరేష్‌నాథ్

**Editor, Publisher & Printer** *PARESH NATH.*
*Head Office: Delhi Press, E-8, Jhandewala Estate, Rani Jhansi Road, New Delhi - 110 055*

ఎడిటర్ & పబ్లిషర్ పరేష్‌నాథ్

ప్రధాన సంపాదకీయ కార్యాలయం & వ్యాపార ప్రకటనలు : ఢిల్లీ ప్రెస్ భవన్, ఇ - 8, జండేవాలా ఎస్టేట్, రాణి ఝాన్సీ రోడ్, న్యూ ఢిల్లీ - 110 055.
స్థానిక సంపాదకీయ కార్యాలయం : 122, చెనాయ్ ట్రేడ్ సెంటర్, 116, పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500 003. ఫోన్ : 27896947, ఇ-మెయిల్ : delhipresshyd@rediffmail.com బ్రాంచి ఆఫీసులు : 31, గ్రౌండ్ ఫ్లోర్, నారాయణ్ ఛాంబర్స్, ఆశ్రమ్ రోడ్, అహ్మదాబాద్ - 380 009 నెం. 11, ఫస్ట్ క్రాస్, బలప్పా గార్డెన్, శివాజీ నగర్, బెంగళూరు - 560 051 ఎ - 4, శ్రీరాం ఇండస్ట్రియల్ ఎస్టేట్, జిడి అంబేద్కర్ మార్గ్, వడాలా, ముంబై - 400 031 16 ఎ, అమృతా బెనర్జీ రోడ్, మొదటి అంతస్తు, కాళీఘాట్, కోల్‌కతా - 700 026 14, మొదటి అంతస్తు సీసన్స్ కాంప్లెక్స్, 150/80, మౌంటియత్ రోడ్, చెన్నై - 600 008 ఫ్లాట్ నెం: బి - జి 3, 4, సప్రూమార్గ్, లక్నో - 226 001 111, ఆషియానా టవర్స్, ఎగ్జిబిషన్ రోడ్, పాట్నా - 800 001 జి - 7, పయవీర్ టవర్స్, మెరీన్ డ్రైవ్, కొచ్చిన్ - 682 031 గీతాంజలి టవర్, షాపు నెం: 114, డా॥ వ్యాస్ హాస్పిటల్ ఎదురుగా, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302 006 12 - బి, మహారాణా ప్రతాప్ నగర్, జోన్ 1, భోపాల్ - 462 011.

© ఢిల్లీ ప్రెస్ వారి వ్రాతపూర్వక అనుమతిలేనిదే ఈ పత్రికలో ప్రచురితమైన ఫొటో, కథ, వ్యాసం, మరే ఇతర రచన గానీ అనువదించటానికి అనుమతించబడదు.
సరస సలిలలో ప్రచురితమైన రచనలు, వాటిలోని ఊరి పేర్లు, పాత్రలు, సంఘటనలు కేవలం కల్పితాలు మాత్రమే. ఇవి ఏ వ్యక్తిని, సంస్థను ఉద్దేశించి ప్రచురించినవి కావు.
ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ప్రచురణ, ముద్రణకర్త పరేష్‌నాథ్ ద్వారా పీఎస్ పీసీ ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, డీఎల్ఎఫ్ - 50, ఇండస్ట్రియల్ ఏరియా, ఫరీదాబాద్, హర్యాణ - 121003 : ఢిల్లీ ప్రెస్, ఇ-8, జండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీలలో ముద్రణ, ఇ-8 ఝండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీ నుంచి ప్రచురితం.
రచయితలకు : మీ రచనలతోపాటు స్టాంపు అంటించిన చిరునామా కవరు తప్పక పంపండి. లేకపోతే త్రిప్పి పంపలేము. మీ రచనలను తెల్ల కాగితంపై స్పష్టమైన పదాలతో వ్రాయండి. టైపు చేసి పంపిన కథలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

*Printed, Published and Edited by Paresh Nath on behalf of Delhi Press Patra Prakashan Private Limited at E-8, jhandewala Estate, New Delhi-110055. Printed by PSPC Press Private Limited 50 DLF Industrial Area Phase-1, Faridabad, Haryana - 121003*

**COPYRIGHT NOTICE**
© DELHI PRESS PATRA PRAKASHAN PTE. LTD., NEW DELHI - 110 055. INDIA.
No article, story, photo or any other matter can be reproduced from this magazine without written permission. **THIS COPY IS SOLD ON THE CONDITION THAT JURISDICTION FOR ALL DISPUTES CONCERNING SALE, SUBSCRIPTION AND PUBLISHED MATTER WILL BE COURTS / FORUMS / TRIBUNALS AT DELHI AND IT WILL NOT BE EXPORTED OUT OF INDIA WITHOUT EXPRESS PERMISSION OF THE PUBLISHERS.** The Publishers retain the right to stop any unauthorised export and claim damages.

ప్రధాన డిస్ట్రిబ్యూటర్
ఢిల్లీ ప్రకాశన్ వితరణ్ ప్రై. లి.
ఇ-8 జండేవాలా ఎస్టేట్, రాణీ ఝాన్సీ మార్గ్,
న్యూ ఢిల్లీ - 110055

Rates : Inland : One copy Rs. 15.
One year Rs.295, Two years Rs. 570. Regd Post

పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నా మోడీషాల వైఖరి మాత్రం 1947 తర్వాత లభించిన స్వాతంత్ర్యం సమాప్తం చేసేలా ఉంది. ఎన్నికల ద్వారా కొత్త ప్రభుత్వాలు ఏర్పాటైనా అంతా గాలివాటమే. ఇక్కడ భగవంతుడే అన్నీ చేయిస్తాడు, పరిశ్రమలు నడిపిస్తాడు. ఆయనే సర్వశక్తివంతుడు అన్నట్లు ఉంటున్నారు. మోడీషా, భగవంతుడు ఇద్దరూ తమను పూజించి, తాము చెప్పింది వింటేనే ప్రభుత్వాల ఏర్పాటు అటుంచి బతకుతెరువుకైనా వీలుంటుందని అంటున్నారు.



రైతులు కొత్త చట్టాలతో విసిగిపోయి ధర్నాకి కూర్చున్నా ఈ దేవుళ్ల మాత్రం పురాణాల ప్రకారం తపస్సు ఏళ్ల తరబడి చేస్తేనే ఫలితమొస్తుందని అంటున్నారు. దేశంలో కూలీలు ఉపాధి లేక అల్లాడుతున్నారు. వారిని కరోనాతో భయపెట్టి వందల మైళ్ల దూరాన ఉన్న ఇళ్లకు పంపారు. దారిలో దెబ్బలు తిన్నారు. తిండి కాదు. కానీ ఎన్నికల్లో మోడీషా డబ్బు కురిపిస్తున్నారు. వాళ్ల చిన్న వ్యాపారులు, కూలీలు, గృహిణులపై (నోట్ల రద్దు, గ్యాస్ ధర పెంపుతో) లాగే ఇతర పార్టీల మీద విషం చిమ్ముతున్నారు.

భారత్ లాంటి విశాల దేశం వివిధ రకాల పార్టీలు ఉండాలి. దీంతో అందరూ అన్ని విషయాలు చర్చించి, తమకు అవసరమైన పాలన పొందవచ్చు. కానీ భారతీయ జనతాపార్టీ దేశంలో ఒకే రాజ్యం కోసం కలలు కంటోంది. ఒకే పార్టీ, ఒకే పాలన, ఒకే నేత, ఒక్కరిమాటే వినేలా ఉండాలట. ఈశ్వరుడు ఒక్కటేనని ఆయనలోనే ఆత్మ ఉందనే పాఠాలు చెప్పేవారు. ఇప్పుడు ఒకే మందిరం ఉండాలని, ఒక్కరి శక్తితోనే అన్ని మందిరాలు నడవాలని ఆశిస్తున్నారు.

ఓసారి తమిళనాడు విపక్ష పార్టీల మీద దాడులు, ఇంకోసారి పశ్చిమబెంగాల్‌లో. కేరళలో పాత కేసులు తోడటం, ఎన్నికల కమిషన్ ఏదో ఒకటి తెగేలా ఆడించటం వంటి జరుగుతున్నాయి. కోర్టుల ద్వారా అక్కడక్కడ న్యాయం లభిస్తోంది, కానీ ఓట్లు పడినా, పడకున్నా ఈ ప్రభుత్వం స్వప్నం నిజమయ్యేలాగే ఉంది.

ప్రజాస్వామ్యం అంటేనే భిన్నత్వం. ఒకే మాటలు పలుకుతుంటే అది బంధించినట్లు అవుతుంది. గ్రామ స్థాయి వరకు అనేక ధోరణులు, పంచాయతీలు నడవటం వల్ల విభిన్న అభిప్రాయాలు వినవస్తుంటాయి. ఇదే ఈ దేశ మూల సూత్రం. ఇదే 1947 తర్వాత లభించింది. నిజానికి ఆంగ్లేయుల పాలనలో కూడా మనకు స్వేచ్ఛ ఎక్కువే ఉండేది. ఎందుకంటే ఇప్పుడు ప్రభుత్వ వ్యతిరేకత పేరిట జైళ్లలో పెట్టినంతగా అప్పుడు లేకుండేది. గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్ తమ అభిప్రాయాలు చెప్పేవారు. కానీ ఇప్పుడు భయం కలుగుతోంది. ఇప్పుడు పోలీసు గూఢచారులు మందిరాల పండితుల వేషంలో అన్ని వీధుల్లో కనిపిస్తున్నారు. ఏ జనాన్ని పీడిస్తారో వారి నుంచే చందాలు వసూలు చేస్తుండటం ఎన్నికల్లో పోరాడటం విచిత్రమే.

విధానాల ఫలితాలన్నీ కనిపిస్తున్నాయి. బిజినెస్‌లు, వ్యవసాయ వ్యాపారాలు కూడా కొందరి చేతిలోకి వెళ్తున్నాయి. దేశాన్ని పిడికిట్లో పెట్టుకునేందుకు వ్యాపారాలు కొందరి చేతికి వెళ్తాయి. కోర్టుల్లో ఎంచుకున్న వాళ్లే కూర్చుంటారు. పోలీసులు, అధికారుల్లో ప్రభుత్వం మాట వినకుండా ప్రజల తరఫున ఉంటే వాళ్లను పాలలో పడిన ఈగలా తీసేస్తారు. ఈ 5 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను, ప్రతిపక్షాలను తిట్టిపోస్తూ జనంపై విషం చల్లుతున్నారు. ఫలితాలు మాత్రం ఉలికిపాటునే కలిగిస్తాయి.

★★★

ఢిల్లీ దగ్గరి గుర్గావ్ దేశంలోకెల్లా పెద్ద ధనిక ప్రాంతం. ఇక్కడ అతి ఎత్తయిన అద్దాల మేడలుంటాయి. వీటిలో పెద్ద కార్లలో తిరిగే వ్యక్తులు 100 రూపాయల నీళ్ల బాటిల్, పూట భోజనానికి 1000 రూపాయలు ఖర్చు చేసేవారుంటారు. కోట్ల కంటే తక్కువ ఇళ్లలో వారు ఉండరు. వీరిలో కొందరు ఓనర్లు, కొందరు మేనేజర్లు, కొందరు కొత్త తరహా కన్సల్టెంట్లు ఉంటారు. వీరిపై డబ్బు కురుస్తూ ఉంటుంది. మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి వీళ్లను చూసి జబ్బలు చరుచుకుంటారు. అమెరికా, చైనా కంటే మనం ఏమీ తక్కువ కాదంటారు.

ఇదే గుర్గావ్‌లో ఏప్రిల్ తొలి వారంలో ఒక గ్రామం దగ్గర ఉన్న గుడిసెల బస్తీకి నిప్పు అంటుకుంది. కాసేపట్లోనే 700 ఇళ్లు కాలిపోయాయి. 1000 కంటే ఎక్కువమంది నిరాశ్రయులయ్యారు. వారి బట్టలు, ఆహారం, గిన్నెలు, డబ్బు అంతా కాలిపోయింది. సర్టిఫికెట్లు, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు అన్నీ బూడిదయ్యాయి. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే 30-30 అంతస్తుల భవనాలు మార్బుల్‌తో మెరుస్తుండే దగ్గర కూలీల కోసం దుర్వాసన గల తేనె తుట్టెలాంటి గుడిసెల స్థానంలో పక్కా ఇళ్లు ఎందుకు కట్టలేరు? ప్రభుత్వాలు పేదల కోసమా, ధనికుల కోసమా? వ్యాపారులు, సంపన్నులకు 5000 గజాలు, 10,000 గజాలు, 20,000 గజాల ప్లాట్లు ఇస్తున్నారు. కూలీలకు తల దాచుకోడానికి 20 గజాల ప్లాట్లు లేదా ఇల్లు కట్టించి ఇవ్వలేవు ప్రభుత్వాలు. ఇలాంటి ప్రభుత్వాలు దేనికి? రామమందిరం పేరిట హంగామా సృష్టిస్తున్నారు. వందల కోట్లు పోగు చేస్తున్నారు. కూలీలకు ఎందుకు ఉండదు? ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి 50 లక్షల వాహనాలు తిరిగే హైవేల గురించి మాట్లాడతారు, కానీ కూలీలకు ఇళ్లు లేవు. ప్రతి నగరంలో మురికి వాడలు కనిపిస్తాయి. గడ్డి గుడిసెపై పట్టపరిచి నివసిస్తుంటారు.

దేశంలో ఇంత సిమెంటు, ఇటుక, ఇనుము సేకరించి తాను పోయిన 60 ఏళ్ల కంటే తర్వాత పార్టీ మార్పిడి జరిగిన నేత విగ్రహాన్ని నిలిపారు, కానీ పేదల కోసం 200 అడుగుల ఇళ్లకు సామాన్లు లేవు. వీళ్లు 60 ఏళ్లుగా వేచి చూసి, పూజలు చేసి, భగవంతున్ని సంతోషపెట్టే భ్రమలో మతం పాటించని వారిపై దాడులకు వెనుకాడరు. నిరు పేదలను పట్టించుకోవటం ప్రతి దేశానికి ఒక బాధ్యత. అందరికి సమానంగా దొరకటం సాధ్యం కాకపోవచ్చు, కానీ ఎండ, వాన, నిప్పు, చీకటి నుంచి కాపాడుకోడానికి నివాసమైతే ఉండాల్సిందే. ఈ ప్రభుత్వాలు భారీ రోడ్ల గురించి దేశమంతా డప్పు కొడుతుంటాయి. కానీ సాధారణ కూలీలకు గ్రామాలు, నగరాల్లో ఉండటానికి ఇల్లు, నీళ్లు, మరుగుదొడ్లు, సీవరేజ్ సదుపాయాలు మాత్రం దొరకవు.



ఈ లోపమంతా ఆ వంద కోట్ల కూలీలదే. వీళ్ల నేటి జీవితాన్ని రేపటి పిల్లల భవిష్యత్తును పార్లమెంటు, అసెంబ్లీ, మందిరాల్లో కూర్చుని హామీలు గుప్పించి అందిన కాడికి మింగి తేపులు కూడా తీయని నేతల చేతుల్లో పెట్టేసారు.

సాధారణ కూలీలైతే నేడు నిప్పుతో, నిరుద్యోగంతో, ఆకలితో, పోలీసుల దెబ్బలతో మాడిపోతున్నారు. ●

# ముక్తార్ అన్సారీ ప్రభుత్వ పట్టులో బాహుబలి

శైలేంద్ర సింగ్



విశ్వ హిందూ పరిషద్ నాయకులు నంద కిశోర్ రూంగటా, భారతీయ జనతా పార్టీ నాయకుల కృష్ణానంద్ రాయ్‌లను హత్య చేసినట్లు ముక్తార్ అన్సారీపై ఆరోపణలు రావడంతో యోగి ప్రభుత్వం ఇలాంటి నేరాలను నియంత్రించి ముస్లిం నాయకుడు, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ముక్తార్అన్సారీని తన పట్టులోకి తెచ్చుకుంది.

కానీ ముక్తార్ అన్సారీకి రాజకీయ రక్షణ కల్పించే సమాజ్ వాదీ పార్టీ నాయకుడు యాదవ్ మౌనం వహించాడు. ముక్తార్ అన్సారీని 'పేదల మెస్సయ్య' అని చెప్పే మాయావతి మౌనవ్రతం పట్టింది. ముక్తార్ అన్సారీ పక్షం వహించే కాంగ్రెస్ పంజాబ్ సరిహద్దు వెలుపల నిస్సహాయ స్థితిలో కనిపించింది. ముక్తార్ అన్సారీ భార్య తనకు న్యాయం చేయాలని రాష్ట్రపతిని వేడుకుంది.

ఎప్పుడు చూసినా తన రెండు చేతులతో రివాల్వర్ తిప్పుతూ ఉండే 'రాబిన్ హుడ్' ముక్తార్ అన్సారీ ఇప్పుడు వీల్ చెయిర్‌పై కూర్చొని నిస్సహాయుడిగా ఉన్నారు.

ఇటీవలే ఉత్తర ప్రదేశ్ పోలీసులు అతన్ని 'బాందా' జైలు బ్యారక్ నెంబర్ 15లోకి పంపించారు.

'పురాణాలు వల్లె వేసే వారు ఎవరైనా మత పరమైన కార్యక్రమంలో విఘ్నం కలిగిస్తే, ఇబ్బంది పెడితే, ధర్మాన్ని అనుసరించే వారిని బాధపెడితే వారిని వధించడం న్యాయమవుతుంది అని భావిస్తారు. వధించే వారికి కీర్తి కూడా లభిస్తుంది.

త్రేతాయుగంలో ఋషులు నిర్వహించే యజ్ఞ హోమాలను రాక్షసులు జరగనిచ్చేవారు కాదు. అప్పుడు విశ్వామిత్ర ఋషి అయోధ్యకు వెళ్లి మహారాజు దశరధునితో రాక్షసులు యజ్ఞాలను చేయనివ్వడం లేదని, తమను ఇబ్బంది పెడుతున్నారని చెప్పి వారిని వధించడానికి రామలక్ష్మణులను తనతో పంపించమని అడుగుతాడు.

అప్పుడు ఋషులు రాక్షసుల భయం లేకుండా క్రతువులు చేసుకోగలుగుతారని చెబుతాడు. కలియుగంలో రాక్షసులు, ఋషులు లేకపోయినా, ధర్మ రక్షణ పేరుతో ప్రజలను భయపెట్టవచ్చు. అలాంటి పరిస్థితులను సృష్టిస్తున్నారు కూడా.

ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒక పెద్ద సవాల్‌గా మారిన ముక్తార్ అన్సారీని కూడా భయపెట్టే పని చేస్తున్నారు. 'బాహుబలి' ఎమ్మెల్యే ముక్తార్ అన్సారీని పంజాబ్‌లోని రోపడ్ జైలులో ఖైదీ చేసారు. సుప్రీంకోర్టు అతన్ని ఉత్తరప్రదేశ్ జైలుకి షిఫ్ట్ చేయమని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత వారి కుటుంబసభ్యులను అతన్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమోనన్న భయం వెంటాడటం మొదలుపెట్టింది.

బాహుబలి ఎమ్మెల్యే ముక్తార్ అన్సారీ కుటుంబసభ్యులు భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వాళ్లు. ముక్తార్ అన్సారీ తాత డాక్టర్ ముక్తార్ అహమ్మద్ అన్సారీ స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న సమయంలో 1926-27 కాలంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండేవారు. అతడు మహాత్మాగాంధీకి బాగా పరిచయం.

ముక్తార్ అన్సారీ తాత బ్రిగేడియర్ ఉస్మాన్‌కి 'మహావీర్ చక్ర' లభించింది. అతడు 1948 యుద్ధంలో భారతీయ సైన్యం తరఫున నౌషెరా పోరాటం చేసారు. భారతదేశానికి విజయం తెచ్చిపెట్టారు. ఈ యుద్ధంలోనే అతడు అమరుడయ్యాడు.

ముక్తార్ అన్సారీ తండ్రి సుభాన్ ఉల్లాహ్ అన్సారీ ఇదే కుటుంబ వారసత్వాన్ని కొనసాగించారు. అతడు కమ్యూనిస్ట్ నాయకుడు. అతన్ని సచ్ఛీలతకు మారుపేరుగా భావిస్తారు. ఈ కారణంగానే సుభాన్ ఉల్లాహ్ అన్సారీ 1971 సంవత్సరంలో నగర పాలిక ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత ఉపరాష్ట్రతి అయిన హమిద్ అన్సారీ కూడా ముక్తార్ అన్సారీ బంధుత్వంలో బాబాయి అవుతారని తెలుస్తోంది.

## దోపిడి, హత్య, కిడ్నాప్

కుటుంబ వారసత్వంతో వచ్చిన ముక్తార్ అన్సారీ ఇమేజ్ బాహుబలి నేతగా మార్చివేసింది. హత్య, కిడ్నాప్, దోపిడీ లాంటి డజన్ల కొద్దీ తీవ్రమైన సంఘటనల ఆరోపణలపై ముక్తార్ అన్సారీపై 40కి పైగా కేసులు నమోదు అయ్యాయి. 2005 సంవత్సరంలో మవూలో హింసను ప్రేరేపించారన్న ఆరోపణలు ముక్తార్ అన్సారీపై ఉన్నాయి.

భారతీయ జనతాపార్టీ నాయకులు కృష్ణానంద రాయ్‌ని అతని 7గురు సహచరులను హత్య చేసిన ఆరోపణలు ముక్తార్ అన్సారీపై ఉన్నాయి. కృష్ణానంద్ రాయ్‌ని హత్య చేయించడానికి సైన్యం నుంచి పారిపోయిన వారి నుంచి మెషిన్‌గన్ తెప్పించారు.

కృష్ణానంద్‌రాయ్, అతని ఏడుగురు సహచరులను హత్య చేసిన తర్వాత పోస్టమార్టమ్ జరిపినప్పుడు అతని శరీరంలో నుంచి 67 తూటాలు బయటకు వచ్చాయి. దీంతో అనాగరిక పద్ధతిలో కృష్ణానంద్‌రాయ్, అతడు ఏడుగురు సహచరులను హత్య చేసినట్లు తెలిసింది.

1996 సంవత్సరంలో మొదటిసారి బహుజన సమాజ్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు ముక్తార్ అలీ బలం పెరిగింది. ఆ తర్వాత ముక్తార్ అన్సారీకి రాజకీయ అండ లభించడం మొదలుపెట్టింది. దీంతో ముక్తార్ అన్సారీ బాహుబలి లాగా పెరిగిపోయాడు. దేవతల వరం పొందిన రాక్షసుల మాదిరి ఉత్పాతాలు సృష్టించడం మొదలుపెట్టాడు.

రాజకీయ అండ కోసం ముక్తార్ అన్సారీ ఒకసారి సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ములాయం సింగ్ యాదవ్‌కి దగ్గరయ్యేవాడు, మరొకసారి అతని సోదరుడు శివలాల్ యాదవ్‌తో ఉండేవాడు. ముక్తార్ అన్సారీ, అతని సోదరుడు

అఫ్జల్ అన్సారీ 'కౌమీ ఏక్తా దల్' పేరుతో రాజకీయ పార్టీ కూడా పెట్టాడు. ఆ తర్వాత దానిని సమాజ్‌వాదీ పార్టీలో విలీనం చేసాడు.

ఆ తర్వాత సమాజ్‌వాదీ పార్టీలో గొడవలు ఏర్పడ్డాయి. అప్పుడు సమాజ్‌వాదీ పార్టీని వదిలేసి ముక్తార్ అన్సారీ తిరిగి బహుజన సమాజ్ పార్టీలోకి వెళ్లిపోయాడు. మాయావతి అతని 'పేదల మెస్సయ్య' అని అభివర్ణించింది.

## బాహుబలి ఇలా తయారయ్యాడు

ముక్తార్ అన్సారీ మవూ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా 5 సార్లు ఎన్నికయ్యాడు. అతడు మొదటిసారిగా బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం సాధించాడు.

ఆ తర్వాత 2002 సంవత్సరంలో, 2007 ఎమ్మెల్యే ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసాడు. తర్వాత అతడు బహుజన సమాజ్ పార్టీలో చేరిపోయాడు. 2009 సంవత్సరంలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసాడు. కానీ విఫలమైపోయాడు.

బహుజన సమాజ్ పార్టీ 2010 సంవత్సరంలో అతని నేరపూరిత వ్యవహారాలను గమనించి పార్టీ నుంచి బహిష్కరించింది. ఆ తర్వాత ముక్తార్ అన్సారీ తన సోదరులతో కలిసి 'కౌమీ ఏక్తాదల్' సంస్థ ఏర్పాటు చేసాడు. తర్వాత అతడు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ 2012 ఎన్నికలలో మవూ నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలుపొందాడు.

2017 సంవత్సరంలో ముక్తార్ అన్సారీ బహుజన సమాజ్ వాదీ పార్టీతో 'కౌమీ ఏక్తాదల్'ను విలీనం చేసాడు. బహుజన సమాజ్‌వాదీ పార్టీ (బసపా) అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి 5వ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించాడు.

కాంగ్రెస్, బసపా, సమాజ్‌వాదీ పార్టీ (సపా) మూడు దళాల్లో ముక్తార్ అన్సారీ గట్టి పట్టు సాధించాడు. జైలు లోపల, బయట రెండు ప్రాంతాల్లో ముక్తార్ అన్సారీ ప్రభావం కొనసాగింది.

జైలులో ఉంటూ ముక్తార్ అన్సారీ ఎక్కువకాలం ఆసుపత్రులలో గడిపేవాడు. దీంతో అతని సౌకర్యాలపై ఎలాంటి ప్రభావం పడేది కాదు.

పూర్వాంచల్‌లోని బెనారస్, మవూ, గాజీపూర్, జాన్‌పూర్ జిల్లాలలో ముక్తార్ అన్సారీ అనుమతి లేకుండా ఆకు కూడా కదలకపోయేది. రాజధాని లఖ్‌నవ్‌లోని చాలా వ్యాపారాల్లో ముక్తార్ అన్సారీ పెట్టుబడులు ఉండేవి. అతని గురించి చెప్పుకోవడానికి ఒక విషయం ప్రత్యేకంగా కనిపించేది. అతడు ఉపయోగించే వాహనాలన్నీ నలుపురంగులో ఉండేవి. అలాగే నెంబర్‌లో 786 ఉండేది. ఈ వాహనాలు నగరంలో ఏ చౌరస్తా దగ్గర



ఆగకపోయేవి. పోలీసులు ఎప్పుడు కూడా చలాన్లు రాసేవారు కాదు.

## మెషీన్‌గన్ సంఘటన

ఆజానుబాహువుగా కనిపించే ముక్తార్ అన్సారీ దూరం నుంచే గుర్తించేవారు. ఫ్యాషన్‌పై ఆసక్తి గల, నాగరికంగా కనిపించే ముక్తార్ అన్సారీకి బంగారు ఫ్రేమ్ ఉన్న కంటి అద్దాలు ధరించే అలవాటు ఉంది. అతని జేబులో ఎప్పుడూ రెండు రివాల్వర్లు ఉండేవి.

మవూ అల్లర్లలో అతడు ఓపన్‌టాప్ జీపుపై నిలబడి ఆయుధం తిప్పుతూ ప్రజలను సవాల్ చేస్తున్న అతని ఫోటోలు చర్చనీయాంశమయ్యాయి. అతడు ఎప్పుడూ టాప్ క్లాస్ ఆయుధాలనే ఇష్టపడేవాడు.

కోల్, రైల్వే, లిక్కర్ కాంట్రాక్టులు, గూండా టాక్స్ ముక్తార్ అన్సారీ ముఖ్యమైన వ్యాపారాలు. ముక్తార్ అన్సారీ నేర జీవితం ముందుగా మక్నూగ్యాంగ్‌తో మొదలైంది. 1995 సంవత్సరం దరి దాపుల్లో అతడు రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పుడు అతడు తన ఇమేజ్ మార్చుకునే ప్రయత్నం చేసాడు. ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలు చేయడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత గాజీపూర్ మవూ ఏరియాలో హిందూ ముస్లిమ్ వోట్ బ్యాంక్ తయారుచేసుకోవడం మొదలు పెట్టాడు. మత పోట్లాటలు మొదలయ్యాయి.

ముక్తార్ అన్సారీ వెళ్లే మార్గంలో అన్నింటికంటే పెద్ద అడ్డంకి కృష్ణానంద్ రాయ్. అతన్ని చంపడానికి ముక్తార్ అన్సారీ ఆయుధాలను సేకరించడం మొదలుపెట్టాడు. సైన్యంలో నుంచి పారిపోయిన సైనికుల నుంచి ఎల్ఎమ్‌జి అంటే లైట్ మెషీన్‌గన్ సంపాదించాడు.

2004 సంవత్సరంలో వారణాసి కౌంట్ పోలీసుస్టేషన్‌లో కృష్ణానంద్ రాయ్, ముక్తార్ అన్సారీ మధ్య ఫైరింగ్ పోట్లాటలు మొదలయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో ఆ సమయంలో సమాజ్‌వాదీ ప్రభుత్వం నడుస్తోంది. ఈ కేసులో ఎస్‌టీఎఫ్‌ను అలర్ట్ చేసారు.

ముక్తార్ అన్సారీ ఒక కోటి రూపాయలు ఇచ్చి సైనికుడి దగ్గర ఎల్ఎమ్‌జి ఆయుధం కొనుగోలు చేయనున్నాడని ఎస్‌టిఎఫ్‌కి తెలిసింది. ఈ పని ముక్తార్ అన్సారీ గన్నర్ మున్నర్ యాదవ్ సైనికుడు బాబూలాల్ యాదవ్‌తో చేయించాడు. బాబూలాల్ జమ్ము కాశ్మీర్ 35 రైఫిల్స్ నుంచి ఎల్ఎమ్‌జి దొంగతనం చేసి పారిపోయి వచ్చాడు.

2004 జనవరి 25న డిప్యూటీ ఎస్‌పి శైలేంద్ర సింగ్ వారణాసిలోని చౌబేపూర్ ఏరియాలో ఆకస్మిక దాడి చేసాడు. సైనికుడు బాబూలాల్, మున్నర్ యాదవ్ దగ్గరి నుంచి 200 తూటాలు, ఒక ఎల్ఎమ్‌జిని స్వాధీనం చేసుకున్నారు. క్రైమ నెంబర్ 17/2004లో ఆర్మ్ యాక్ట్, 18 / 2004లో ఆర్మ్ యాక్ట్, 18 / 2004లో ముక్తార్ అన్సారీపై పోటా యాక్ట్ అనుసరించి కేసు నమోదు చేసారు.

ముక్తార్ అన్సారీ కేసులో ఇరుక్కోవడం చూసి రాజకీయ శక్తులు డిప్యూటీ ఎస్‌పి శైలేంద్ర సింగ్‌పై ఎఫ్ఐఆర్ మార్చమని, ముక్తార్ అన్సారీ పేరు పోటా చట్టం నుంచి తొలగించమని ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టాయి.

రాజకీయ ఒత్తిళ్లను భరించలేక డిప్యూటీ ఎస్‌పి శైలేంద్ర సింగ్ తన ఉద్యోగానికి రాజీనామా చేసాడు.

శైలేంద్ర సింగ్ రాజకీయాలను నేరాల నుంచి విముక్తి కలిగించే పోరాటాన్ని కూడా మొదలుపెట్టాడు. అయితే వాళ్లు అతనిపై కేసులు పెట్టించి బాధపెట్టడం మొదలుపెట్టారు. ఈ తలనొప్పులన్నీ భరించలేక శైలేంద్ర సింగ్ ఒక సాధారణ రైతుగా మారి జీవితం గడపడం మొదలుపెట్టాడు. 2021 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వం శైలేంద్రసింగ్‌పై పెట్టిన కేసులన్నీ వెనక్కి తీసేసుకుంది.

## క్లిష్టంగా మారిన కృష్ణానంద్ హత్య

ముక్తార్ అన్సారీ పేరుతో ప్రముఖ వ్యాపారవేత్త, విశ్వ హిందూ పరిషద్ జాతీయ కోశాధికారి నంద కిశోర్ రూంగటా కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. విశ్వ హిందూ పరిషద్ ప్రముఖ నాయకుడు, ఒక బొగ్గు వ్యాపారవేత్తను కూడా కిడ్నాప్ చేసాడు.

నంద కిశోర్ రూంగటా కిడ్నాప్ వారణాసిలోని రవీంద్రపురి కాలనీలో ఇంట్లో 1997 జనవరి 22వ తేదీ సాయంత్రం జరిగింది. ఈ సంఘటన మొత్తం వ్యాపార ప్రపంచంలో సంచలనం సృష్టించింది.

నంద కిశోర్ రూంగటా కిడ్నాప్‌లో ముక్తార్ అన్సారీ గ్యాంగ్‌లోని కొందరు సభ్యుల పేర్లు బయటికి వచ్చాయి. ఆ తర్వాత ముక్తార్ అన్సారీపై భారతీయ జనతాపార్టీ నాయకుడు కృష్ణానంద్ రాయ్ హత్య ఆరోపణ వచ్చింది. భారతీయ

జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడటంతో ఇప్పుడు ప్రతీకార భావనతో పనులు జరుగుతున్నట్లు అనిపిస్తోంది.

2005 సంవత్సరంలో కృష్ణానంద్ రాయ్, అతని ఏడుగురు సహచరుల హత్యలో మెషీన్‌గన్ మాత్రమే ఉపయోగించారు. మెషీన్‌గన్ కేసులో సరైన విచారణ జరిగితే బహుశా కృష్ణానంద్ రాయ్ హత్య జరిగి ఉండకపోయేది. కృష్ణానంద్ రాయ్ హత్య జరిగిన తర్వాత కూడా ముక్తార్ అన్సారీకి వ్యతిరేకంగా రాజకీయ ఒత్తిడి కారణంగా దర్యాప్తు మొదలుకాలేదు.

కృష్ణానంద్‌రాయ్ భార్య రెండోసారి దర్యాప్తు చేయమని డిమాండ్ చేసింది. 2006 సంవత్సరంలో దర్యాప్తు మొదలైంది. ఈ కేసులో సాక్షిగా ఉన్న శశికాంత్ రాయ్ 2006లోనే హత్యకు గురయ్యాడు. శశికాంత్ రాయ్, ముక్తార్ అన్సారీ, అతని భాగస్వామి మున్నా బజరంగీ స్నేహితులను గుర్తు పట్టాడు. పోలీసులు దీనిని ఆత్మహత్య అని పేర్కొన్నారు. కేసు మూసి వేసారు.

కృష్ణానంద్‌రాయ్ భాజపా నాయకుడు ఇలాంటి పరిస్థితిలో భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2017 సంవత్సరంలో ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి మొదలైంది. ఈ విషయం ముక్తార్ అన్సారీకి తెలిసిపోయింది. అతడు బాందా జైలు నుంచి పంజాబ్ జైలుకు తనను బదిలీ చేయించుకోవడంలో సఫలీకృతుడయ్యాడు.

ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వం రాష్ట్రంలో మాఫియాకు వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ముక్తార్ అన్సారీని లక్ష్యంగా చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో ముక్తార్ అన్సారీ పెరుగుతున్న ఆస్తులను జప్తు చేసుకోవడం మొదలుపెట్టింది. రాజధాని లఖ్‌నవ్‌లో కట్టుకున్న ఎన్నో నిర్మాణాలను బుల్‌డోజర్‌తో కూల్చివేసింది.

ఇది మాత్రమే కాదు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముక్తార్ అన్సారీని పంజాబ్ నుంచి ఉత్తరప్రదేశ్‌కి తిరిగి తీసుకువచ్చే పని మొదలుపెట్టింది. ఇది పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ భాజపా ప్రభుత్వం మధ్య ఒక పెద్ద సవాల్‌గా మారింది.

కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. ముక్తార్ అన్సారీ భార్య ఆసఫా అన్సారీ రాష్ట్రపతికి ఉత్తరం రాసి తనకు భద్రత కల్పించమని విన్నవించుకుంది. ముక్తార్ అన్సారీకి యోగి ప్రభుత్వంతో ముప్పు ఉందని అతని కుటుంబసభ్యులు భయపడుతున్నారు.

## రాజకీయ బాధితులు

ఎంత పెద్ద నేరస్తుడు అయినా, రాజకీయ పీఠంపై కూర్చున్న వ్యక్తి అతని కంటే ఎక్కువ శక్తిమంతుడుగా ఉంటాడు. అతడు ఈ సందేశాన్ని తన ఓటు బ్యాంకుకు తెలియచేయడానికి కూడా పని చేస్తాడు. 1996 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లో దళిత ఉన్నత కులాల ఓటు బ్యాంకు యుద్ధం జరిగింది. మాయావతి ముఖ్యమంత్రి అయ్యింది. మాయావతి బాహుబలి ఎమ్మెల్యే రఘురామ్ ప్రతాప్‌సింగ్ ఉరఫ్ 'రాజా భయ్యా'ను భూస్థాపితం చేస్తానని ప్రతిజ్ఞ చేసింది.

ప్రతాప్ గఢ్ కుండా అసెంబ్లీ సీటు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన 'రాజా భయ్యా'కి వ్యతిరేకంగా పోటా చట్టం కింద


కృష్ణానంద్ రాయ్

కేసు నమోదు చేయించి జైలుకి పంపించింది. 'రాజా భయ్యా' ముసలి తండ్రి, ఇతర కుటుంబసభ్యులపై కేసులు పెట్టారు. ఇల్లు నేల కూల్చారు.

'రాజా భయ్యా'కి వ్యతిరేకంగా ఎన్నో కేసులు పెట్టారు. అతనికి ఏ నాయకుడి సహాయంగానీ, కోర్టు మద్దతుగానీ లభించలేదు. 'రాజాభయ్యా' జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు మాయావతిని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేసారు.

1996 సంవత్సరం నుంచి 2017 వరకు ముక్తార్ అన్సారీ కూడా ఏదో ఒకటి మాట్లాడేవాడు. కానీ 20 సంవత్సరాల తర్వాత ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి సీట్లో కూర్చొన్నాక ముక్తార్ అన్సారీలో భయం నీడలు ఆవహించడం మొదలుపెట్టాయి. ఆ సమయంలో ముక్తార్ అన్సారీకి బాహుబలి నీటిలో మునిగిపోతున్నట్లు అనిపించడం మొదలైంది.

జీపుపై ఎక్కి ఆయుధం చేత పట్టుకుని గాలిలో తిప్పే ముక్తార్ అన్సారీ వీల్ చెయిర్‌లో కూర్చొని అందరి ముందు ఎంతో బలహీన పడిపోయినట్లు కనిపించడం మొదలు పెట్టాడు. ఇలా చేస్తే చట్టం అతనికి సహాయం చేస్తుందని ఆశ.

ముక్తార్ అన్సారీపై బోలెడన్ని కేసులు ఉన్నాయి. కానీ ఏ కేసులోనూ శిక్ష వేయించడానికి దానికి తగిన సాక్ష్యాధారాలు ఎవ్వరి దగ్గర లేవు.

## భయపెట్టి ఒత్తిడి తెచ్చే పద్ధతి

యోగి ప్రభుత్వం ముక్తార్ అన్సారీని భయపెట్టి ముందుకు సాగాలని కోరుకుంటోంది. ఈ వంకతో హిందుత్వ ఓటు బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలని అనుకుంటున్నది.

ముక్తార్ అన్సారీ యుద్ధం బాహుబలి నుంచి తొలగిపోయి పంజాబ్ వర్సెస్ ఉత్తరప్రదేశ్, కాంగ్రెస్ వర్సెస్ భాజపాగా తయారైపోయింది. భాజపా తనకు వ్యతిరేకంగా మాట్లాడే ఇతర నేతలతో కూడా ఇలాగే చేస్తోంది.

గుజరాత్ హార్దిక్ పటేల్, ఉత్తరప్రదేశ్ చంద్రశేఖర్ రావణ్, ఆజంఖాన్, బీహార్ కన్నయ్య కుమార్ ఇందులో ఉన్నారు.

మాయావతి, అఖిలేశ్ యాదవ్‌లకు దగ్గరగా ఉన్న నాయకులపై కేసుల విచారణలు జరుగుతున్నాయి. ఈ కారణంగానే వాళ్లు పేదవారు, అణచివేతకు గురైన వారి గురించి మాట్లాడటం లేదు.

ముక్తార్ అన్సారీని లక్ష్యంగా పెట్టుకోవడానికి కారణం ఒకటి ఉంది. అతడు ముస్లిం నాయకుడు. అతడు ముస్లిముల గొంతు వినిపించడానికి కృషి చేసాడు.

భాజపా ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని భయపెట్టి ఉంచాలనుకుంటోంది. ఉత్తర ప్రదేశ్‌లో ఒక పోలీసు అధికారి అమితాబ్ ఠాకూర్‌ను ఈ కారణంగానే బలవంతంగా అతనికి వీఆర్ఎస్ ఇప్పించింది. ఎందుకంటే అతడు ఆర్టీఐ చట్టం సహాయంతో ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు.

పోలీసు ఆఫీసర్ కావడంతో ప్రభుత్వం అతడు ప్రశ్నించడాన్ని అసౌకర్యంగా భావించింది. ఇలాంటి స్థితిలో అతన్ని సమయానికి ముందే పదవీ విరమణ చేయించింది. ఢిల్లీ అల్లర్లను ప్రశ్నించిన పత్రికా ప్రతినిధులపై కూడా రాజద్రోహ కేసులు పెట్టింది.

బెంగాల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వ్యతిరేకంగా భాజపా అన్ని రకాల ఎత్తుగడలు వేస్తోంది. పన్నాగాలు పన్నుతోంది. ప్రతిపక్ష నేతలతో చివరి నేత అయిన మమతా బెనర్జీ భాజపాకి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడుతున్నారు. ●






# ఒంటరి ఇంటిపై దొంగల దుర్మార్గపు చూపు

సునీల్

ఉత్తర ప్రదేశ్, గాజీయాబాద్. 2021 జనవరి 17వ తేదీన శాస్త్రినగర్ ఏరియాలో నివసించే బాబీజైన్ తన కుటుంబంతో కలిసి ఆగ్రా వెళ్లాడు. అతనికి కాన్పూర్‌లో ఇనుము వ్యాపారం ఉంది. బాబీజైన్ ఆగ్రా నుంచి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో పెద్ద దొంగతనం జరిగింది.

బాబీజైన్ ఇంటి గేటు విరిగిపోయి ఉంది. ఇంటి లోపల సామాను అంతా చిందరవందరగా పడేసి ఉంది. లక్ష పావు రూపాయల నగదుతోపాటు వజ్రాలు, బంగారు నగలు కూడా మాయమై పోయాయి. ఆ ఆభరణాల విలువ దాదాపు 14 లక్షల రూపాయలు ఉంటుంది. ఇది చూసి అందరూ హతాంశులైపోయారు.

పోలీసు విచారణలో దొంగలు బాబీజైన్ కుటుంబం ఇంట్లో లేదన్న సంగతి తెలుసుకుని వాళ్లు ఈ దోపిడీకి తెగ బడ్డారని తెలిసింది.

2020 సంవత్సరం నవంబర్ నెలలో బీహార్, బాంకా జిల్లాలో శివ విహార్ (పోలీస్ కాలనీ)లో అర్ధరాత్రి దొంగలు మాజీ జిల్లా కౌన్సిలర్ కాంచన్ సాహ్ ఇంటి తాళం పగులగొట్టి లోపలికి చొరబడి నగదుతోపాటు మూడు లక్షలు విలువ చేసే ఆభరణాలను ఎత్తుకెళ్లిపోయారు.

ఈ విషయం గురించి మాట్లాడుతూ కాంచన్ సాహ్ భర్త దిలీప్ కుమార్ సాహ్, తాను చాత్ పండుగ సందర్భంగా రజావున్‌లోని తమ పూర్వీకుల ఇంట్లో ఉన్నానని పోలీసులకు చెప్పాడు.

ఇదే రోజు రాత్రి దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 30 వేల రూపాయలతోపాటు బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.

2020 సెప్టెంబర్‌లో మధ్యప్రదేశ్, ఇండౌర్ బాణ్‌గంగా పోలీసుస్టేషన్ పరిధిలో దొంగలు ఒక స్థానిక గ్యాస్ కంపెనీ కాంట్రాక్టర్ ఇంటిపై దాడి చేసి లక్షల రూపాయల బంగారం దోచుకున్నారు.

దొంగతనం జరిగిన సంఘటన మొత్తం సీసీ టీవీ కెమెరాల్లో బందీ అయ్యింది. ఇంటి యజమాని చెబుతున్న ప్రకారం దొంగలు దాదాపు 22 తులాల బంగారం తీసుకెళ్లారు. దీని విలువ 30 లక్షలు ఉంటుందని అంచనా వేసారు.

దేశ వ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి దొంగతనం కేసులు ఎన్నో వెలుగులోకి వస్తుంటాయి. ఢిల్లీ కూడా దీనికి మినహాయింపు ఏమీ కాదు. 2018లో ఐపిసి సెక్షన్ కింద నమోదైన మొత్తం 2,36,476 కేసులలో 75 శాతం దొంగతనానికి సంబంధించినవే. దొంగతనానికి సంబంధించిన ఈ కేసులలో 86 శాతం దొంగలను గుర్తించలేకపోయారు.

2020, నవంబర్‌లో దొంగలు ఒక రాత్రి ఉత్తర ప్రదేశ్ సాహిబాబాద్ ఏరియా కౌశాంబీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైశాలీ సెక్టర్-3లో వ్యాపారవేత్త పియూష్



కుమార్ ఇంట్లో దొంగలు ముందుగా మందు పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత లక్షల రూపాయల విలువైన వస్తువులను మాయం చేసారు.

కొంతమంది దొంగలు మరీ దుర్మార్గంగా ప్రవర్తిస్తారు. తమ చీకటి పనులతో మీడియా, సినిమా ప్రపంచం వరకు విస్తరిస్తారు. 'బంటీ చోర్' గుర్తుందా? అతని అసలు పేరు దేవేందర్ సింగ్. తన తెలివైన దొంగతనాలతో అతనికి 'సూపర్ చోర్' అని బిరుదు లభించింది.

ఒక సమయంలో 'బంటీ చోర్' ఎంతగా చర్చల్లోకి వచ్చాడంటే అతనిపై 2008 సంవత్సరంలో ఒక సినిమా 'ఓయ్ లక్కీ లక్కీ ఓయ్' నిర్మించారు. అతను 2010 సంవత్సరంలో టెలివిజన్ రియాలిటీ షో 'బిగ్‌బాస్'లో కూడా కనిపించాడు.

ఇలాంటి ఒక దొంగ ఉన్నాడు. అతని పేరు కాలియా. అతడు రాజస్థాన్‌లోని బాడ్‌మేర్ ప్రాంతంలో నివసించేవాడు. అతడు 100కిపైగా పెద్ద దొంగతనాలు చేసాడు. అతనిపై 45 కేసులు నమోదయ్యాయి. అతడు బాడీమేర్ పోలీసులకు ఊపిరి ఆడకుండా చేసాడు.

కాలియాకు దొంగ వ్యాపారాలు, మాదక ద్రవ్యాల వ్యసనం ఉన్నట్లు చెబుతారు. ఈ రెండింటి కోసం అతడు ఎన్నోసార్లు దొంగతనం చేసాడు. ఎన్ని దొంగతనాలు చేసాడో తనకే తెలియదు. ఈమధ్య అతన్ని పోలీసులు అరెస్టు చేసారు.

దేశంలో ఖాళీగా ఉన్న ఇళ్లను రెక్కీ చేసి, అందులో దొంగతనం చేసే బంటీ, కాలియా లాంటి దొంగలు ఎంతమంది ఉన్నారో తెలియదు. చాలా పట్టణ ప్రాంతాల్లో పనిమనుషులు, డ్రైవర్లు లేదా వాచ్‌మెన్‌లు ఇలాంటి దొంగలకు తమ యజమానుల వివరాలు అందిస్తుంటారు. దాంతో వారికి పని మరింత సులభమవుతుంది.

కాబట్టి ఇలాంటి వ్యక్తుల విషయంలో మనమందరం జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటివి మనకు జరగవన్న ఆలోచన మన మనసులోంచి తీసివేయాలి. ●




సతీశ్ 'బబ్బా'

# ప్రేమ సంపద

వాకిట్లో ఏదో దబాల్న పడ్డ శబ్దం విని మోహినికి రామ్ జీవన్ వచ్చాడని అర్థమైంది. తన నమ్మకాన్ని దృఢపరచుకోవడానికి ఆమె లేచింది. వాకిట్లో ఒక మట్టి పెళ్ల పడి ఉండడం చూసింది. ఎందుకంటే ఈ రోజు రామ్ జీవన్ తాను రావడానికి ఇదే గుర్తుగా రామ్ జీవన్, మోహినిల ప్రేమ హద్దులు దాటింది. రామ్ జీవన్ లేకుండా మోహిని ఒక్కక్షణం కూడా ఉండ లేకపోతోంది. కానీ మోహిని ఇంటి వాళ్లకు రామ్ జీవన్ కథ తెలుసు.

రామ్ జీవన్ మంచి వ్యక్తి కాదు. అతను నాటు వైద్యంతో పాటు చట్ట విరుద్ధ వ్యాపారాలు చేస్తుండేవాడు. అతను కట్నం ఆశలో పడి తన భార్యను సైతం చంపేశాడు. కానీ మోహినిపై రామ్ జీవన్ ఏ మంత్రం పని చేసిందో తెలియదు.

రామ్ జీవన్ మోహినికి బంధువైనా సరే వాళ్ల ఇంటివాళ్లు తమ కూతురుపై అతని నీడ కూడా పడకూడదని కోరుకునేవారు.

మోహిని కుటుంబం మొత్తం చదువుకుంది. అన్నయ్య కూడా ఉద్యోగం చేస్తున్నాడు. మోహిని కూడా ఇంటర్ పాసైంది.

రామ్‌జీవన్ వచ్చాడని తెలుసుకుని మోహిని ఇంటి నగలు, నగదు ఒక సంచిలో వేసి ఇంటిపైకి వెళ్లింది. ఇంట్లో అందరూ నిద్రపోతున్నారు. మొత్తం గ్రామంలో నిశ్శబ్దం ఆవరించి ఉంది. ఈ రోజు గల్లీలో తిరిగే కుక్కలకు కూడా నిద్ర వచ్చేసింది. వాటి అరుపులు ఆగి పోయాయి. ఆమె నెమ్మదిగా నడుస్తూ ఉంది. వెనుక ఉన్న కాంపౌండ్ వాల్ వరకు వెళ్లింది. రామ్ జీవన్ అక్కడే నిలబడి ఎదురు ఉన్నాడు.

మోహిని రామ్ జీవన్ బాహువుల్లో ఎంత వీలయితే అంత తొందరగా ఒదిగి పోవాలనుకుంది. పక్కన ఉన్న పెంకు టిల్లు నుండి ఆమె రామ్ జీవన్‌కి చాలా దగ్గరకు వెళ్లింది. రామ్ జీవన్ ఆమె సంచిని తీసుకున్నాడు. వాటిని ఒక వైపు పెట్టి తన చేతులను అందించి మోహినిని కూడా కిందకు దించాడు.

రాత్రి సగానికి పైగా గడిచిపోయింది. ఇద్దరు రాత్రంతా నడిచారు. ఉదయం తెల్లవారే వరకు వాళ్లు చీమ చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్ద ప్రాంతానికి వచ్చి ఆగిపోయారు.

తెల్లారింది. వాళ్లు ఆగిన చోటుకు దగ్గరలోనే రామ్ జీవన్ వ్యవసాయ భూమి ఉంది. అక్కడ రామ్ జీవన్ ముఖ్యమైన స్నేహితులు మకాం వేసి ఉండేవారు. మోహినిని అక్కడే వదిలేసి రామ్ జీవన్ తన సహచరుడొకరిని తీసుకువచ్చాడు.

అతనిని మోహిని దగ్గర కూర్చో బెట్టి రామ్ జీవన్ తాను స్వయంగా భోజనం తీసుకురావడానికి ఒకవైపు వెళ్లిపోయాడు.

వెళుతూ వెళుతూ రామ్ జీవన్ మోహినితో మూటలో ఏమేం ఉన్నాయో తెలుసుకోవాలనుకున్నాడు. అప్పుడు మోహిని 80 వేల రూపాయలు, వెండి, బంగారు నగలు ఉన్నాయని అతనికి చెప్పింది.

ఒక చూపు సంచిపైవైపు వేసి మోహినికి ఊరట కలిగిస్తూ 'దానిని నేను నాతో పాటు తీసుకు వెళుతున్నాను. ఇంకొంచెం నగదు ఏర్పాటు చేసుకుని నేను సాయంత్రం వరకల్లా వచ్చేస్తాను. తర్వాత మనం ఎక్కడికైనా దూరంగా వెళ్లిపోదాం' అని చెప్పాడు.

ఆమె పక్కన కూర్చున్న వ్యక్తి పేరు శంకర్, అతని మాటలను శ్రద్ధగా వింటున్నాడు. ఈ రోజు ఠాకూర్ బంగారు పిట్టను వలవేసి పట్టుకువచ్చాడని శంకర్‌కి తెలుసు. కానీ అతను నోరు మూసుకున్నాడు.

రోజు గడిచిపోయింది. చీకటి పడింది. కానీ రామ్‌జీవన్ రాలేదు. శంకర్ ఇంక ఆగలేకపోయాడు. 'మీరెక్కడ ఉంటారు?' అని అడిగాడు.

'కిశన్‌పూర్‌లో' మోహిని జవాబిచ్చింది.

'అలాగా, మా యజమాని నాటువైద్యం చేసే చోటా?' శంకర్ అడిగాడు.

మోహిని మౌనం వహించింది.

శంకర్ మళ్ళీ అడిగాడు 'మీ పేరేమిటి?'

'మోహిని' చిన్నగా జవాబు ఇచ్చింది.

'పేరుకు తగ్గ పేరు' శంకర్ అన్నాడు.

నిజంగానే ఆమె ఆ రాత్రి చందమామలా మెరిసిపోతోంది.

శంకర్ 'మీరు ఎందుకు ఇల్లు వదిలేశారు?' అని అడిగాడు.

మోహిని సిగ్గుపడుతూ 'మీ యజమానితో పాటు ఉండడానికి' అని చెప్పింది.

శంకర్ మనసులోనే ఆలోచించడం మొదలు పెట్టాడు. మా యజమాని భలే మాయ చేశాడు. ఇప్పుడామె పరిస్థితి ఏమవుతుందో తెలియదు. మళ్లీ అతను ఆలోచిస్తూ పిచ్చిపిల్ల, నువ్వు మంచి పని చేయలేదు. తల్లిదండ్రులు ఎప్పుడూ తమ

సంతానం క్షేమాన్ని కోరుకుంటారు. కలలో కూడా తప్పుగా ఆలోచన చేయరు. కసాయి కూడా తన పిల్లలను సంతోషంగా ఉండాలని, అలా చూడాలని కోరుకుంటాడు' అని అనుకున్నాడు.

మనసులోనే శంకర్ మౌనం వహించాడు. సరిగ్గా అదే సమయంలో ఎవరివో అడుగుల చప్పుడుపై అతని దృష్టి మరలింది.

రాత్రి 10 గంటలు అవుతోంది. ఇద్దరూ ఉలిక్కి పడ్డారు. దూరంగా నక్క ఊళ పెట్టిన భయంకరమైన అరుపు వినిపించింది.

దగ్గరికి వస్తున్న ఒక ముఖం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. అతనే రామ్ జీవన్. దగ్గరికి వచ్చి రామ్ జీవన్ శంకర్‌ను ఒకవైపు తీసుకెళ్లాడు. అక్కడికి వెళ్లాక శంకర్ ఛాతీపై రామ్‌పురీ చాకు పెట్టాడు. శంకర్ పాదాల కింద భూమి క్రుంగిపోసాగింది. ఎదురుగా మృత్యువు నిలబడి ఉంది. అతని గొంతు ఎండిపోయింది.

'చావాలనుకుంటున్నావా...?' అన్నాడు రామ్ జీవన్.

శంకర్ నాలుక తడారిపోయి గద్గద స్వరంతో 'అ... అ... అయ్యగారూ...' అన్నాడు.

'చాకు తీసుకో. ఆ అమ్మాయిని చంపేసెయ్. లేకపోతే నాతోపాటు నువ్వు కూడా ఇరుక్కుపోతావు. పోలీసులు మన ఇద్దరినీ వెతుకుతున్నారు' రామ్ జీవన్ మెల్లగా అయినా కర్కశమైన గొంతుతో చెప్పాడు.

'లేదు లేదు అయ్యగారూ, ఈ పని నేను చేయలేను. నేను ఎన్నడూ కోడిని కూడా కోయలేదు...' శంకర్ ఆగి ఆగి చెప్పాడు.

'అయితే తీసుకో. నువ్వే చావడానికి...'

శంకర్ ఇప్పటి వరకు నియంత్రించుకున్నాడు.

అతను ఒప్పుకుంటూ 'అయ్యా తమరు కావాలంటే నన్ను చంపేయండి. కానీ నాతో ఈపని కాదు' అన్నాడు.

రామ్‌జీవన్ కొంచెం డీలా పడిపోయి 'ఒక కండిషన్‌తో నువ్వు బయటపడగలవు. నువ్వు ఎవరితోనూ చెప్పవద్దు. నేను ఏది చెబుతానో అదే చేస్తాను' అన్నాడు.

'మీ షరతులన్నీ అంగీకరిస్తాను' శంకర్ భయపడుతూ చెప్పాడు.

'రా' అని చెప్పి రామ్ జీవన్ మోహిని దగ్గరకు వెళ్లాడు. శంకర్ దూరంగా నిలబడి జరగకూడనిదాని గురించి అంచనా వేస్తున్నాడు. రామ్ జీవన్ మోహినిని ఒక చిన్న కొండవైపు తీసుకు వెళ్లాడు. దూరంగా కీచురాళ్ల శబ్దంలో రాత్రి మరింత భయంకరంగా మారింది.

ప్రేమతో గుడ్డిదైపోయిన మోహిని ఉత్సాహంగా అటువైపు వయ్యారాలు పోతూ ఆవేశంగా వెళుతూ ఉంది. ఎందు కంటే కొండచాటున అతను తనను చాలా ప్రేమిస్తాడని ఆమెకు అనిపిస్తోంది. తనలో నిండిన యవ్వనాన్ని జుర్రుకుంటాడని అనుకుంది.

ఎన్నోరోజుల తర్వాత ఈ రోజు అన్నీచేయడానికి ఒక మంచి అవకాశం లభించింది. రామ్ జీవన్ బాహువుల్లో ఒదిగిపోవడానికి ఆమె తహతహలాడి పోతోంది.

కానీ ఇదేంటి, మోహిని రామ్ జీవన్‌ను హత్తుకోగానే ఆకాశం అదిరి పోయింది. రామ్ జీవన్ ప్రేమించడానికి బదులు ఒక చేత్తో మోహిని గుండెలో రామ్‌పురీ చాకును దించేశాడు. రెండో చేత్తో ఆమె నోరు గట్టిగా మూసి లోబరుచుకున్నాడు.

మోహిని అరవలేకపోయింది. ఆమె అరుపులు లోలోపలే అణిగి పోయాయి. ఆమె అచేతనంగా మారిపోయిన తర్వాత రామ్ జీవన్ ఆమెను వదిలేశాడు.
శంకర్ నోరుమూసుకుని ఒక కసాయి చేతుల్లో బలిపశువుగా మారిన మోహిని పరిస్థితిని చూస్తూ ఉన్నాడు.

తాను ఏ శరీరంతో ఆడుకున్నాడో, ఎవరైతే లక్షలు విలువచేసే సంపదను తీసుకుని ఇల్లు, కుటుంబం, బంధువర్గం వదిలేసి వచ్చారో, ఈ రోజు మోహినికి రామ్ జీవన్ కాలనాగులా మారాడు.

'అలా నిలబడి ఏం చూస్తున్నావ్? లే. ఈమె శవాన్ని ఇక్కడి నుండి తీసెయ్' రామ్ జీవన్ గొంతు విన్న శంకర్ నిద్రలో నుండి మేల్కొన్నట్లుగా ఒక యంత్రంలాగా అతను మోహినిని ఒక వైపు నుండి పైకెత్తాడు. తర్వాత ఇద్దరు ఆమెను ఒక పల్లపు ప్రాంతానికి తీసుకు వెళ్లారు.

ఆ ప్రాంతంలో ఒక లోతైన పెద్ద గోతిని చూసి శంకర్ రామ్ జీవన్ ఇప్పటి దాకా ఏం చేశాడో అర్థం చేసుకున్నాడు. అదే గోతిలో ప్రేమ సంపదను పూడ్చి పెట్టినట్లు మోహిని శవాన్ని పూడ్చిపెట్టాడు. ●


DELHI PRESS

LETS CARRY FORWARD INTELLIGENT CONVERSATIONS

Sarita Digital



Log on to www.sarita.in

Sarita carries forward its tradition of intelligent conversations and debates to a wider world with more articles, stories and essays for you to appreciate. Make the sarita website your gateway to a wider world.


Politics | Society | Economy | Travel | Health | Life | Fiction | Poetry | Humour | Entertainment

सरिता

You can also connect with us on f https://www.facebook.com/SaritaMagazine
For print subscription call our toll free 1800 103 8880 or log on http://www.delhipress.in/subscribe
For digital edition click on estore.delhipress.in

# ఒకే అగ్నిలో

రమేశ్ మనోహరా



'ఏంటి సుగంధ, నేను విన్నది నిజమేనా?' అని మీనా అనగానే సుగంధి బదులిస్తూ 'నువ్వు ఏం విన్నావు మీనా?' అంది.

'నీకు పవన్‌తో సంబంధం ఉందని...'

'అవును ఉంది'

'నువ్వు ఒక వితంతువు. ఒక వితంతువు ఇంకొకరితో సంబంధం పెట్టుకోకూడదని నీకు తెలుసుకదా' అంటూ ఆమె మళ్లీ కాసేపు ఆగి 'ఇప్పటికే నీకు 58 ఏళ్లు వచ్చాయి' అంది.

'అయితే ఏంటి?' సుగంధ బదులిస్తూ 'మహిళకు వృద్ధాప్యం వస్తే ఆమెలో కోర్కెలు ఉండవా? నీకు కూడా 55-56 ఏళ్లు వచ్చాయి కదా. నీకు కోరిక కలిగితే అన్నయ్యతో పడుకోవా?' ప్రశ్నించింది.

మీనా ఏమీ జవాబివ్వలేకపోయింది. సుగంధ చెప్పిందంతా నిజమే. ఆమె కూడా ఈ వయసులో శృంగారం చేస్తుంది. అలాంటిది సుగంధ వితంతువైతే ఏంటట? ఎంతైనా మహిళ హృదయం కదా. ఆమె ఏమీ బదులివ్వలేదు. అప్పుడు సుగంధ 'ఏం జవాబివ్వలేదు నువ్వు' అంది.

'నువ్వు చెప్పింది నిజమే' మీనా అంగీకరిస్తూ చెప్పింది.

'మహిళ వితంతువైతే ఆమెకు ఈ సామాజిక నిబంధన ఎందుకు?' సుగంధ ఎదురు ప్రశ్నిస్తూ చెప్పింది. అప్పుడు మీనా క్షణం పాటు ఏమీ మాట్లాడలేకపోయింది.

ఆ తర్వాత సుగంధ 'ఒక వ్యక్తి భార్య మరణిస్తే అతడు ఎక్కడైనా తిరగొచ్చు. అప్పుడు సమాజం ఏమీ అనదు. ఎందుకంటే మగాడు. కానీ మహిళ ఎవరితోనైనా సంబంధం పెట్టుకుంటే ఆమె దోషి అయిపోతుంది' అంది.

'మరైతే నువ్వు పవన్‌ను పెళ్లి ఎందుకు చేసుకోవు?' ప్రశ్నించింది మీనా.

'ఇప్పుడంతా లివ్ ఇన్ రిలేషన్ (సహజీవనం) కాలం నడుస్తోంది. కాని స్నేహితులుగా కలసి ఉండలేమా?' అంది సుగంధ.

'సరే సరే, నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి. నేను విన్నదేదో నీకు చెప్పేసాను' కోపంగా అనేసి కానీ 'నువ్వు ముగ్గురు పిల్లల తల్లివి. వారికి తెలిస్తే ఏమవుతుంది? ఇది ఆలోచించావా?' అంది.

'అవును, అన్నీ ఆలోచించాను. అమ్మ హృదయంలో మరొక హృదయం ఉంటుందని, ఆమెకూ కోరికలు ఉంటాయని పిల్లలకు తెలియదా?' అంటూ వివరిస్తూ 'చూడు మీనా దీని గురించి ఆలోచించకు. నువ్వు కోరిక కలిగితే అన్నయ్యతో తీర్చుకుంటావు. అనకూడదు కానీ, ఒకవేళ నువ్వు కూడా నాలా ఒంటరివైతే నేను ఇప్పుడు చేస్తున్నదే నువ్వూ చేసేదానివి. సమాజానికి భయపడి ఒకవేళ చేయకుండా ఉన్నా నీలో రగిలే అగ్ని లోలోపలే కాలి నిన్ను భస్మం చేస్తుంది' అంది.

'అయ్యో, సరేనమ్మా ఇక దీని గురించి నిన్ను ఏమీ అడగను. నీకు నచ్చింది చేసుకో' అంటూ వెళ్లిపోయింది. మీనా

మీనా సుగంధ గురించి చెప్పిందంతా సత్యమే. సుగంధ పవన్‌తో లైంగిక సంబంధం పెట్టుకుంది. ఆమె ముగ్గురు పిల్లలకు తల్లి అనేది కూడా నిజమే. వారు ముగ్గురికీ పెళ్ళియ్యి కాపురాలు కూడా చేసుకుంటున్నారు. అందరికంటే పెద్ద కూతురు శీల, ఆమె పెళ్లి కోటాలో జరిగింది. సుగంధ కొడుకులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటున్నారు. ఒకరు సాగర్‌లో ఇంజనీరైతే, మరొకరు కటీనీలో తహశీల్దార్.

సుగంధ ఒంటరిగా తన పూర్వీకులు ఉన్న జీవ్‌రా పట్టణంలో ఉంటుంది. ఒంటరిగా ఉంటుందంటే మిగిలిన ఇల్లు అద్దెకు ఇచ్చేసింది.

'అమ్మా ఒంటరిగా ఉండకు' అని సుగంధ పిల్లలు ఇద్దరూ చెబుతున్నారు. తమ దగ్గరికి వచ్చి ఉండమని అంటూంటే అప్పుడప్పుడు వెళ్లి వస్తుంటుంది.

ఒకట్రెండు నెలలు కొడుకు దగ్గర ఉంటుంది. కానీ అక్కడ ఉన్నప్పుడు ఆమె స్వేచ్ఛను హరించినట్లు ఉండేది. అప్పుడు మళ్లీ తన పూర్వీకుల పట్టణానికి వెళ్లేది.

అక్కడ సుగంధకు పెద్ద ఇల్లు ఉంది. అందులో ఓ పోర్షన్ అద్దెకిచ్చింది. ఒక దాంట్లో తాను ఉంటుంది. భర్త పేరున పెన్షన్ కూడా వస్తుంది. ఆమె భర్త శైలేంద్ర తహశీల్ కార్యాలయంలో అధికారిగా ఉండేవాడు. రిటైరైన ఏడాదికే ఆయన గుండెపోటుతో చనిపోయాడు.

ఇవాళ్టికి 3 ఏళ్లు గడిచిపోయాయి. అప్పటి నుంచి ఒంటరిగా ఫీలవుతోంది. ఇప్పుడు సొంతంగా పనులు చేసుకుంటుంది. సామాజిక బాధ్యతలు కూడా



చూసుకుంటుంది. కాళ్లు, చేతులు ఆడనప్పుడు కొడుకుల దగ్గరికి వెళ్లి ఉంటుంది. పైగా అద్దెలు సమయానికి వసూలు చేయాల్సి వస్తుంది.

అందుకే ఆమె అక్కడ ఉండటం తప్పని సరి. ఎక్కువ శాతం సుగంధ ఒంటరిగానే గడుపుతుంది. కానీ వేసవి సెలవులు వస్తే కూతురు, కొడుకుల పిల్లలు వస్తుంటారు. శూన్యంగా ఉండే ఇల్లు ఒక్కసారిగా సందడిమయం అవుతుంది. ఒంటరిగా పగలు బాగానే గడుస్తుంది. కానీ రాత్రికాగానే ఆందోళన కలుగుతోంది. ఏమీ దిక్కుతోచదు. ఇలాంటప్పుడు శైలేంద్రతో గడిపిన సమయం చలన చిత్రంలా ఆమె కళ్ల ముందు తిరుగుతుంది. కానీ వితంతువైనప్పటి నుంచి శైలేంద్ర జ్ఞాపకాలు, ఆయనతో గడిపిన క్షణాలు ఆమెను నిద్రపోనిచ్చేవి కాదు.

పవన్ సుగంధ ఇంట్లో అద్దెకుండే వాడు. అతడు ఒంటరిగా ఉంటాడు. పాలిటెక్నిక్‌లో సివిల్ మెకానిక్‌గా చేసేవాడు. అతనికి 56 ఏళ్ల వయసు ఉంటుంది. అతని భార్య చనిపోయింది. దీంతో కొడులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉజ్జయినిలో ఉంటున్నారు. ఇద్దరూ పెళ్లి చేసుకునుని స్థిరపడ్డారు.

రిటైర్మెంట్‌కు 6 ఏళ్ల సమయం ఉంది. అతడు అద్దెకోసం ఇల్లు వెతికేందుకు వచ్చాడు. క్రమక్రమంగా ఇద్దరి మధ్య ఆకర్షణ పెరిగింది. ఏరోజైనా పనిమనిషి వంట చేయడానికి రాకపోతే సుగంధ పవన్‌ను తన దగ్గరకుపిలిచేది లేదా తనే అతని దగ్గరికి వెళ్లేది.

పవన్ పైపోర్షన్‌లో ఉండేవాడు. మెట్లు సుగంధ గది ముందు నుంచే ఎక్కాలి. రాకపోకల్లో అనేకసార్లు వారి చూపులు చాలాసార్లు కలుస్తుండేవి. సుగంధ అతన్ని తన ఇంటికి పిలిచినప్పుడు చాలాసార్లు కావాలనే కొంగు జారవిడిచేసేది. బ్లౌజులోంచి ఎద పొంగును పవన్ అలాగే చూస్తుండేవాడు. ఆమె కొంగుతో కప్పుకునేది కాదు.

ఇప్పుడు సుగంధ 58 ఏళ్ల వితంతువు. అయినా టీవీలో అవాంఛిత దృశ్యాలు చూస్తుంటుంది. ఆమెలో కూడా కోరికలు పుడుతుంటాయి. ఒక్కోసారి ఆగలేక విలవిల్లాడిపోయేది.

ఒక రోజు సుగంధ పవన్‌ను ఇంటికి భోజనానికి పిలిచింది. అతనికి అన్నం వడ్డిస్తూ కామం చూపులు కూడా చూస్తోంది. ఆమె కొంగు కూడా పదే పదే జారవిడుస్తోంది. కానీ పవన్ అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఆమె వయసులో అతనికంటే పెద్దది. అతని కళ్లలో సిగ్గు తెరలు కమ్ముకున్నాయి.

సుగంధ చొరవ తీసుకొని అడిగేసింది. 'పవన్ ఒంటరిగా ఉంటున్నావు. భార్య లేదు. అయినా రాత్రి ఎలా గడుపుతావు?'

పవన్ ఏమీ జవాబివ్వలేదు. ఒక వితంతువు వృద్ధ మహిళ ఈ ప్రశ్న అడిగి అతనిలో కంగారు పుట్టించింది. అతను చాలాసేపటి వరకు జవాబివ్వకపోవటంతో సుగంధ 'మళ్లీ మీరేమీ జవాబివ్వలేదు?' అంది.

'దిండు తీసుకొని తడుము తుంటాను' పవన్ జోక్‌గా చెప్పాడు.

'భార్యలోటు తీరిపోతుందా?' అని సుగంధ అనగానే తెల్లబోయి 'మీరు ఏం చెప్పాలనుకుంటున్నారు?' అన్నాడు.

'నేను ఉన్నాను కదా మీ కోసం' అంటూ కామం చూపులతో అతన్ని చూడసాగింది.

'మీరు వయసులో నాకంటే పెద్ద'

'పెద్దదాన్నే, అయితే ఏంటి? ఒక మహిళ హృదయం కూడా ఉంది నాకు'

'సరే, మీరు స్వయంగా చెబుతున్నారు గనక నాకేమీ అభ్యంతరం లేదు'

ఆ తర్వాత నుంచి వారిద్దరూ ఒకరికొకరు పడకగదుల్లోకి వెళ్తూ ఉండేవారు. వారి సంబంధాలపై వెంటనే అనుమానాలు చెలరేగాయి. కానీ ఇవాళ మీనా వారి సంబంధం గురించి అడిగిన విషయాలను సుగంధ సూటిగా జవాబు చెప్పి మనసులోని అలజడినంతా వెళ్లగక్కింది. కానీ ఒక వితంతువుగా ఉండి, ఆమె చేస్తున్నపని శోభనిస్తుందా? సమాజానికి తెలిస్తే అందరూ నిలదీస్తారు, ధూషిస్తారు.

మీనా మాత్రం సుగంధ ముందు పవన్‌ను పెళ్లాడే విషయం ప్రస్తావించింది. ఆమె సూచన బాగానే ఉంది.పెళ్లంటే సామాజికంగా లభించే ఒక లైసెన్స్ ఇద్దరిలో ఒకే అగ్నిరగులుతోంది.

కానీ ఈ వయసులో పెళ్లి చేసుకుంటే హేళన చేయరా? అలాగని ఇలాంటి సంబంధం పెట్టుకున్నా హేళన చేస్తారు.

సుగంధ పెద్ద సంకటంలో పడింది. ఆమె ముందడుగేసి సంబంధం పెట్టుకుంది. కానీ దీనికంటే పెళ్లి మంచిది. కొంతకాలం జనం ఏదో అంటారు, కానీ తర్వాత నోరు మూసు కుంటారు. ఈ వయసులోనూ పెళ్లి చేసుకున్న జంటల్ని ఆమె చాలా చూసింది. మరైతే పవన్‌తో మాట్లాడి పెళ్లి ఎందుకు చేసుకోకూడదు?

'అరే సుగంధా, మీరు ఎక్కడికి వెళ్లి పోయారు?' పవన్ వచ్చి ఈ మాటలు అనగానే సుగంధ పాత జ్ఞాపకాల నుంచి తిరిగొచ్చింది 'చాలా లోతైన ఆలోచనల్లోకి జారిపోయినట్లుంది' అన్నాడు.

'అవును పవన్ నేను జ్ఞాపకాల్లో లీనమైపోయాను'

'చూస్తుంటే పాత జ్ఞాపకాలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయనిపిస్తోంది'

'అవును మీరు నిజం చెప్పారు'

'చూడు సుగంధా, జ్ఞాపకాలను మరిచిపో. లేదంటే అవి బతుకు సాగనివ్వవు'

'ఎలా మరవాలి పవన్. మీతో నేను పెట్టుకున్న సంబంధం మంచిది కాదు' దిగులును దాచుకుంటూ చెప్పింది సుగంధ. ఆతర్వాత కొన్నిక్షణాలు ఆగి 'జనం మనల్ని వేలెత్తి చూపుతారు. ఈలోగా మనం నిర్ణయం తీసుకోవాలి'

'నిర్ణయమా? ఏ నిర్ణయం సుగంధా?' పవన్ ఆశ్చర్యపోయి అడిగాడు.

'మన మధ్య ఉన్న సంబంధాన్ని తెంచుకుందాం, లేదంటే శాశ్వతం చేసుకుందాం'

'నాకు మీ భావం అర్థం కావట్లేదు'

'నేను చెప్పేదేమిటంటే మీరు ఇల్లు ఖాళీ చేసి ఎక్కడికైనా వెళ్లిపోండి లేదా మనం పెళ్లి చేసుకుని ఇక్కడే ఉందాం'

సుగంధ ఈ ప్రతిపాదన తీసుకు రాగానే పవన్ లోలోపలే సంతోషించాడు. 'కానీ ఈ సంబంధం ఎలా ఉంటుంది' అంటూ 'మనం పెళ్లి చేసుకుందాం. ఈ విషయం పిల్లలు అందరు గృహస్థులైపోయారు కదా. ఇలాంటప్పుడు మన పెళ్లి నిర్ణయం ...' అన్నాడు.

'వీలుకాదు అంటున్నావు అంతేనా' పవన్ ఆగటం చూసి సుగంధ బదులిచ్చింది. 'ఆ తర్వాత వారు తమ తమ సంసారాల్లో బిజీగా ఉన్నారు. ఇదెందుకు ఆలోచించరు మీరు. మనం పెళ్లి చేసుకంటే వారు మన గురించిన చింత నుంచి విముక్తులవుతారు. యవ్వనం అంతా ఎంజాయ్ మెంట్, పిల్లల్నికనటం కోసం ఉంటుంది. కానీ భార్యా భర్తలు ముసలివారైపోతే ఒకరికొకరు చాలా అవసరమవుతుంది. ఇవాళ మనకు ఇదే కావాలి. మీకు ఈ విషయం ఎందుకు అర్థం కావట్లేదు?'

'మీరు బాగా ఆలోచించారు సుగంధా. నా భార్యపోయాక నన్ను ఒంటిరితనం బాగా వేధిస్తోంది. కానీ మీరు నా జీవితంలోకి వచ్చాక నా ఒంటరితనమంతా దూరమైపోయింది'

'నిజం చెప్పారు. నాకు కూడా రాత్రిళ్లు ఒంటరిగా ఉంటే భర్త చాలా గుర్తుస్తోంటాడు' సుగంధ కూడా తన బాధ చెప్పింది.

'అంటే మనమిద్దరం ఒకే అగ్నిలో రగులుతున్నాం. ఇప్పుడు మనం పెళ్లి ఎలా చేసుకోవాలన్నదే ఆలోచించాలి'

'మీరు పెళ్లికి ఒప్పుకున్నట్లేనా?' చాలా సంవత్సరాల తర్వాత సుగంధ ముఖంలో సంతోషం మెరుస్తోంది. ఆతర్వాత ఆమె 'పెళ్లి ఎలా చేసుకోవాలి? ఇదంతా నేను ఆలోచించాను' అంది.

'ఏమి ఆలోచించారు?'

'కోర్టులో నిశ్శబ్దంగా స్నేహితుల మధ్య పెళ్లి చేసుకుందాం'

'సరే'

'కానీ ఈ సంగతి ఎవ్వరికీ, చివరికి పిల్లలకూ తెలియ కూడదు'

'కానీ పిల్లలకైతే చెప్పాల్సిందే కదా' అంటూ 'మన కాళ్లు చేతులు ఆడనప్పుడు చూసుకునేది వారే కదా' అన్నాడు పవన్.

పెళ్లి తర్వాత ఒక పార్టీ ఇద్దాం. దానికి ఏర్పాట్లు మన పిల్లలు చేస్తారు' అని సుగంధ చెప్పటంతో పవన్ కూడా అంగీకరించాడు.


ఆ తర్వాత సరిగ్గా నెల రోజులకు దగ్గరి స్నేహితుల మధ్య కోర్టులో పెళ్లి చేసుకుని వారు జీవిత భాగస్వాములై పోయారు. కాలనీ అంతా ఆశ్చర్య పోయింది. వారు పెళ్లి గురించి కాస్తంత సమాచారం కూడా బయటికి రానివ్వలేదు.

ఇద్దరు వృద్ధుల అపూర్వ వివాహమంటూ జనం నవ్వుకున్నారు. కానీ వారు దీన్ని ఏమాత్రం పట్టించుకోలేదు.

ఎవరు సంతోషంగా ఉన్నా లేకున్నా వారి సంతానం మాత్రం ఈ పెళ్లితో ఆనందించారు. ఎందుకంటే వారికి తల్లిదండ్రుల రూపంలో ఒక కొత్త జంట దొరికింది. ●

# చాయ్ దుకాణం

మహమ్మద్ షఫీక్ అశ్రఫ్



ప్రపంచంలోని ప్రతివిషయం మీకు తెలిసే చాయ్ దుకాణం అది. మనం డిజిటల్ యుగంలో బతుకుతున్నాం. ఏది కావాలన్నా, కేవలం వేళ్లు తిప్పితే చాలు సమాచారం మన ముందుకు వస్తోంది. కానీ దీనికన్నా తాజా సమాచారం మీ చాయ్ దుకాణం దగ్గర దొరుకుతుంది.

ఎవరి కొడుకైనా మీసాలు తీయించుకున్నా, ఎవరి భార్య అయినా పోట్లాటపెట్టుకుని పుట్టింటికి వెళ్లి పోయినా... ఎవరి ఇంట్లో ఏం వంట చేసినా, ఎవరి మేక ఇతరుల పొలంలోకి వెళ్లి పోయినా ఇలాంటివార్తలు ఎలాంటి ఫీజు లేకుండా చాయ్ దుకాణం దగ్గర లభిస్తాయి. ఇంటర్నెట్ ఏదీ లేకున్నా, టీవీ, రేడియో లేకున్నా, ఇక్కడి వార్తలు అచ్చంగా టెలివిజన్ లాంటి మసాలా దినుసులా ఉంటాయి.

అన్నిటికంటే ఆసక్తికరమైన విషయమేమిటంటే అక్కడ తాత ముత్తాల కాలం నాటి పాత విషయాలు చెప్పేవారు మీకు ఎప్పుడూ దొరుకుతారు. వాళ్లు మీరు పుట్టకముందు ఉన్నవాళ్లే అయినా వారి బుర్రలో విషయాలు మెమరీ కార్డు లాగా సేవ్ అవుతాయి.

ఇలాంటి వార్తాహరుల్లో ఒకరు బాదో చాచా ఒకరు. అతని దగ్గర కావలిసినంత సమయం ఉంటుంది. ఏ సంఘటన అయినా, కళ్ల ముందు కనబడుతున్నట్లుగా పూసగుచ్చినట్లు చెబుతాడు.

ఊర్లోని ప్రతి సందు మలుపుల్లో చౌరస్తాలో అతను దొరుకుతాడు. మీరు అతన్ని ఈ మూల మలుపులో కలసి వెళ్లగానే తర్వాతి మలుపులో మీకన్నా ముందుగానే అతను మీకు దర్శన మిస్తాడు. అతను ఏదారిలో వెళతాడో ఈ రోజుకి కూడా ఎవరూ తెలుసుకో లేకపోయారు.

ఇమ్రాన్ ఈ రోజుకు కూడా ఎప్పుడు చూసినా హుషారుగా, చలాకీగా కనిపిస్తుంటాడు. అతని జుట్టు 20 సంవత్సరాల క్రితమే నెరసిపోయినా అతని శారీరక స్థితిలో ఇప్పటికీ ఎలాంటి మార్పుగానీ లేదా ముసలితనం ఛాయలు గానీ కనిపించవు. అతని కోసం కాలమే ఆగి పోయిందా అనిపిస్తుంది. అతనికి మనుమలు, మనుమరాండ్రు ఉన్నారని ఎవరూ చెప్పలేరు.

తెల్లవారుతూనే రఘు చాచా టీకొట్టు దగ్గర ప్రజలు గుమి గూడడం మొదలు పెట్టారు. సరిగ్గా ఇదే నగరంలోని ఏదో ఒక రెస్టారెంట్‌లో ఉన్నట్లుగా ఉంటుంది. అక్కడ ఫుడ్ ఐటమ్ సెలెక్ట్ చేయడానికి కనీసం అర్థగంట గడచిపోతుంది. ఆర్డర్ ఇచ్చిన తర్వాత అది మనకు చేరడానికి మరో అర్థగంట పడుతుంది, ఇక ఐటమ్ మెనూకార్డ్ లోనే రాసి ఉంటుంది. ఇక టైమ్ లిమిట్ అంటూ ఏమీ ఉండదు. మీరు తింటూ ఎంతసేపు ఉన్నా, ఎంతసేపు కూర్చున్నా అది మీ ఇష్టం. తిన్నా, తినకున్నా సెల్ఫీ తీసుకుని జనానికి ఖచ్చితంగా 'సోనూవిత్ మోనీ అండ్ థర్టీ ఫైవ్ అదర్స్ ఎట్ ఓస్మానీ రెస్టారెంట్' అని చెప్పవచ్చు.

ఇక్కడ కూడా కొంచెం అలాగే కనిపిస్తుంది. 5 రూపాయల చాయ్ తాగి జనం మూడున్నర రూపాయల వార్తాపత్రిక చదువుతారు. తర్వాత దేశ, విదేశాలతో పాటు మొత్తం ఊరు, చుట్టుపక్కల గ్రామాల కథలన్నీ చెప్పుకుంటారు. ఎవరికీ ఎలాంటి కాలపరిమితి లేదు. ఇంట్లో ఉండే వృద్ధులు చాయ్ దుకాణం దగ్గర దొరుకుతారని అందరికీ తెలుస్తుంది. అది కూడా విత్ అదర్స్.

ఎప్పటి మాదిరిగానే బాదో చాచా ఆకాశవాణి వార్తలు వినిపించడం మొదలు పెట్టాడు. 'ఈ హరిగాడికి ఏమైంది. పెద్ద పెద్ద పిల్లలను చదివించడం కోసం ట్రైన్‌లో పంపిస్తాడు. వాళ్లు ఇప్పటి నుండే సైకిల్‌పై స్టేషన్‌కి వెళతారు. అక్కడి నుండి అబ్బాయిల్లాగా ట్రెయిన్ పట్టుకుని మార్కెట్‌కి...'

'చదువుకుని ఏం చేస్తారు? కలెక్టరు అవుతారా ఏంటి ? కొందరైతే ఊరు గౌరవ మర్యాదలు గుర్తుపెట్టుకుంటారు. మెట్రిక్ పూర్తి చేశారు. ఇప్పుడు వారు ఏదో ఒక సులభమైన సబ్జెక్టు తీసుకుని ఇంటి నుండి చదువుకుంటారు'

దానితో పాటే వేడి వేడి చాయ్‌తో



పాటు తాజా విషయాల పూర్తి చర్చ మొదలైంది. అందరూ ఒక్కసారిగా హరి చాచాను దెప్పిపొడవడం మొదలు పెట్టారు.

ఒకరేమో అతను వట్టి వేలు ముద్రగాడని, ఇప్పుడే అయ్యగారు కూతుళ్లను చదివించడానికి బయలు దేరాడు అని అంటే, ఇంకొకరు చదువుకొని అదే పొయ్యి అప్పడాల కర్ర చూసుకోవాలి. వాళ్లేమైనా ఇందిరా గాంధీలవుతారా అని అన్నారు.

మర్నాడు బాదో చాచా చాయ్ దుకాణం ముందు కనిపించలేదు. తెలివైన తన మనుమరాలుకు స్కూల్లో ప్రభుత్వం సైకిల్ పథకం కింద డబ్బులు రాబోతున్నాయని, దాని కోసం రసీదు సంపాదించే ప్రయత్నంలో బాదో చాచా తిరుగుతున్నాడని తెలిసింది.

ఇమ్రాన్‌కు నిన్న హరి చాచాను దెప్పి పొడిచిన మాటలు గుర్తుకు వచ్చాయి. తాను చిన్నప్పుడు సైకిల్ తొక్కటం నేర్చుకుంటున్నప్పుడు అతని వయసులోనే ఉన్న కొంత మంది ఆడ పిల్లలు కూడా తొక్కడం నేర్చుకునే వారు.

ఈ సమయంలో బాదో చాచాతో పాటు ఆ ఊళ్లోని కొంతమంది వృద్ధులు తనను హేళన చేయడానికి వెనుకాడలేదు. మరి ఇప్పుడు తన మనుమరాలికోసం సైకిల్ డబ్బులకు కోసం రసీదు తీసుకురావడానికి స్వయంగా వెళ్లాడు.

మర్నాడు ఇమ్రాన్ 'నిన్న రాలే దెందుకు బాదో చాచా ?' అని అడిగాడు. అతను చెప్పడం మొదలు పెట్టాడు.

'ఏం చెప్పను బాబూ, మనుమరాలు జగ్మలా తొమ్మిదో తరగతికి వచ్చింది. ఆమెకు సైకిల్ ఇస్తున్నారు. దానికి రసీదు తీసుకురావడానికి వెళ్లాను. చాలా ఇబ్బంది పడ్డాను బాబూ, ఏసైకిల్ షాపతను కూడా రసీదు ఇవ్వడానికి ఒప్పుకోలేదు. అందరికీ కమీషన్ కావాలి. ముందుగా చెక్ దొరికితే ఇంత ఇబ్బంది ఎదురయ్యేది కాదు'

'ఇది సర్కారు ప్రభుత్వం పని, ముందు రసీదు స్కూల్‌లో జమ చేయండి. తర్వాత మీకు చెక్ దొరుకు తుంది అంటారు. సైకిల్ డబ్బులు ఇవ్వాలనుకుంటే ఇచ్చేయాలి. అంతే గాని రసీదు అడగమేంటి? ఈ డబ్బులతో ఎవరైనా విందు చేసుకుంటారా? సైకిలే తెచ్చుకుంటారు.

ఇది ఇప్పటి కాలం పిల్లలకు కూడా తెలుసు. ప్రభుత్వం వారికి డబ్బులు ఇస్తుందని, వాళ్లు కొనుక్కున్నాకే ఊపిరి పీల్చుకుంటారు. కొద్దిసేపు కూడా నిలబడ నివ్వరు' అన్నాడు.

'అవును చాచా, కానీ జగ్మలా అమ్మాయి. ఆమె సైకిల్ నడిపితే అంత బాగుండదు' ఇమ్రాన్ దెప్పిపొడిచాడు.

'అదికాదు బాబూ, ఆమె స్కూలు చాలా దూరం. చిన్ని ప్రాణం ఎంత దూరం నడవాలో. స్కూలు, ట్యూషన్ అన్నింటికి వెళ్లాలి. సైకిల్ ఉంటే కొంచెం సులువవుతుంది. ఇప్పుడు ప్రపంచం ఎక్కడి నుండి ఎక్కడికి వరకు వెళ్లిందో చూడు, చదువుకోకపోతే మంచి సంబంధం దొరకదు'

'కానీ మీరే హరి చాచా కూతురు విషయంలో ఏమన్నారు? చదువుకొని కలెక్టరవుతుందా? ఏమిటి అన్నారు గదా!' ఇమ్రాన్ మళ్లీ రెచ్చగొట్టాడు. ఈసారి బాదో చాచా ఎలాంటి జవాబు ఇవ్వలేదు.

ఇమ్రాన్ ముసి ముసిగా నవ్వుతూ 'బాబా, మీరు మీ మనవరాలు గురించి ఎలా ఆలోచిస్తున్నారో, అలాగే ఇతరుల కూతుళ్ల గురించి కూడా ఆలోచించండి. మీకు గుర్తుందా? నా చిన్నతనంలో మీరు నన్ను రెచ్చగొట్టినపుడు, అప్పుడు నాతో పాటు ఊళ్లో ఆడపిల్లలు కొంతమంది ఉన్నారు కూడా. వాళ్లు సైకిల్ నేర్చుకుంటున్నారిప్పుడు. ఈరోజు మీరు స్వయంగా మీ మనవరాలికి సైకిల్ కొనుగోలు చేయడానికి ఇంత కష్టపడుతున్నారు' అన్నాడు.

'కాలం మారిపోయింది, మీ ఆలోచన కూడా మార్చుకోండి. ఊళ్లో సౌకర్యం ఉంటే ఆడపిల్లలు చదువు కోవడానికి ట్రెయిన్‌లో ఎందుకు వెళతారు? గత్యంతరం లేక వెళుతున్నారు. ఇప్పుడు ఇలా దెప్పి పొడుస్తారు. భవిష్యత్తులో మీదాకా వచ్చినప్పుడు దాన్నే మళ్లీ మెచ్చుకుంటారు'

'ఎవరికి ఏం తెలుసు హరి చాచా కూతురు నిజంగా కలెక్టరవుతుందేమో. లేకపోతే కనీసం ఊర్లోనే కోచింగ్ సెంటర్ అయినా పెడుతుందేమో. బహుశా అప్పుడు మీ జగ్మలాకు ఇలా మార్కెట్‌కు వెళ్లాల్సిన పని ఉండదు'

అప్పుడే వారి మధ్యలోకి సత్తో బాబా వచ్చి చెప్పడం మొదలు పెట్టాడు. 'అమ్మాయిలు చదువు కేవలం కొడుకు పెళ్లికి మంచి సంబంధం లభించడానికే. మనల్ని ఎవరు డాక్టర్లు, ఇంజనీర్లు చేశారని. ఉద్యోగాలు చేయించారని' అన్నాడు.

ప్రస్తుతం ఎవరిని చూసినా తమ కోడలు, కూతుళ్లను మాస్టర్‌లను తయారు చేయడంలో మునిగిపోయారనిపిస్తున్నది. వారి కోసం సులభమైన పద్ధతులను వెతుకుతున్నారు. ఉద్యోగం చేయిస్తారు. మగవారితో సమానంగా కూర్చోవడం లేవడం చేయిస్తారు. ఇంటి పద్ధతులన్నీ గంగలో కలిపేస్తారు. ఇది ఆడపిల్లలందరికీ అందాన్నివ్వదు.

దాంతో ఇమ్రాన్, 'చాచా, ఒకవేళ అందరూ మీలాగా ఆలోచిస్తే, తమ కూతురు, కోడలు కోసం లేడీ డాక్టర్‌ను వెతికి నప్పుడు వారిని ఎక్కడి నుండి తీసుకు వస్తారు? ఇంటిలోని ఆడవాళ్లు పొలాల్లోకి వెళ్లి కూలీపని చేస్తే, మేకలు కాస్తే, పశువులకు మేత తెచ్చేస్తే మీరే వంట చెరకు తెస్తే ఇది మీకు అందాన్ని స్తుందా?'

'ఇలాంటి స్త్రీలు మీ దృష్టిలో కష్టపడే వాళ్లుగా, చెప్పినట్లునడుచుకొనే వారిగా కనిపిస్తారు కానీ, చదువుకున్న డాక్టరు ఇంజనీరు లేదా ఉద్యోగం చేసే అమ్మాయిలు మాత్రం సంస్కార హీనులు. పొలం, చెలకల్లో కేవలం ఆడవాళ్లే పనిచేస్తారు. అక్కడ కూడా మగవాళ్లే ఉంటారు. నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. బాబీనే దుకాణం నడుపుతోంది. రఘు చాచా అయితే ఇప్పటి వరకు రాత్రిపూట బండి దగ్గర కనిపించనే లేదు'

'ఇక్కడ కూడా కేవలం మగవాళ్లే ఉంటారు. వారు ఇక్కడ ఎంత సంస్కార వంతమైన మాటలు మాట్లాడుతారో ! ఇది అందరికీ తెలుసు' అన్నాడు ఇమ్రాన్.

ఇదివిని అందరూ నోరు మూసు కున్నారు. ఎవరూ కూడా ఎలాంటి ప్రశ్నలు వేయలేదు, వాటికి జవాబులూ చెప్పుకోలేదు. ఇమ్రాన్ అక్కడి నుండి వెళ్లిపోయాడు.

రెండు రోజుల తర్వాత ఇమ్రాన్ తెల్లవారుతుండగానే ట్రెయిన్ అందు కోవడానికి బయలుదేరాడు. స్టేషన్‌కి వెళ్లే దోవలో ఉన్నఆటస్థలంలో బాదో చాచా తన మనవరాలుకు సైకిల్ నేర్పిస్తూ ఉండడం ఇమ్రాన్‌కి కనిపించింది.

చాచా చూపులు ఇమ్రాన్‌తో కలిశాయి. ఇద్దరు ముసిముసిగా నవ్వు కున్నారు. చాయ్ దుకాణం దగ్గర ఇమ్రాన్ చెప్పిన మాటలు అతనిపై ప్రభావం చూపించాయి. ●

# కూటమి సంస్కారం

ఈశ్వర్ దయాళ్ జైస్వాల్



గులాబ్ చంద్ నెల రోజుల యాత్ర తర్వాత అలసిపోయి ఇంటి కొచ్చేసాడు. సూట్‌కేస్ పెట్టేసి సోఫోలో నడుము వాల్చగానే టేబుల్ మీదున్న ఒక కొత్త పెళ్లి పత్రిక మీద దృష్టి పడింది.

గులాబ్ చంద్ పక్కనున్న తన శ్రీమతితో 'ఈ పెళ్లిపత్రిక ఎవరిది?' అన్నాడు.

శ్రీమతి బదులిస్తూ 'మీ బాల్యం నాటి చెడ్డీ స్నేహితుడైన మంత్రిగారు ఇవాళే ఇచ్చిపోయారు. ఆయన గారాల కొడుకు పెళ్లి తన ప్రాంత ఎంపీ కూతురుతో అనుకోగానే కుదిరి పోయిందన్నరీతిలో ఖాయమైందన్నారు. మీరు కూడా వరుడి బృందంతో రావాలని ఆహ్వానించారు' అంది.

సంతోషం, ఆశ్చర్యంతో పెళ్లి పత్రికను అలా తీయగానే పత్రికపై రాసిన ఒక అక్షరదోషాలపై దృష్టి పడటంతో గులాబ్ చంద్ మెదడులో ప్రకంపనలు మొదలయ్యాయి. 'ముద్రణలో ఇంత పెద్ద తప్పు జరిగింది. అయినా మంత్రిగారు దీన్ని గమనించలేదా...' అంటూ కేకలేసాడు.

శ్రీమతిగారు కూడా ఉలిక్కిపడి 'ఏం తప్పు జరిగింది? నేనైతే దీన్ని ఇంత వరకు ముట్టనేలేదు. మీరు రావడానికి దాదాపు గంట ముందే మంత్రిగారు ఇచ్చిపోయారు' అంది.

గులాబ్‌చంద్ ఆ కార్డును శ్రీమతి చేతిలో పెట్టాడు. చూడగానే ఆమె కూడా తెల్లబోయింది.

ఆ విషయమే అలా ఉంది. కవర్‌కు బయట, లోపల 'పాణిగ్రహణ సంస్కారం' బదులు 'కూటమి సంస్కారం' అని రాసుంది.

ఈ పనికిమాలిన ఒక్క పదంతో గులాబ్ చంద్ అలసట మరిచిపోయి 'మంత్రికి ఫోన్ కలుపు' అన్నాడు.

అప్పుడు శ్రీమతి 'ఇప్పుడిప్పుడే అలసిపోయి ఇంటి కొచ్చారు. ముందు ఫ్రెష్ అయ్యి ఏమైనా టీ, టిఫిన్ తీసుకోండి, తర్వాత మంత్రిగారితో మాట్లాడుకోవచ్చు' అంది.

శ్రీమతి మాటకు విలువిస్తూ గులాబ్‌చంద్ ఫ్రెష్ అయ్యేందుకు వెళ్లారు. కానీ 'కూటమి సంస్కారం' మాత్రం మనసులో తొలుస్తూనే ఉంది. ఆయన మంత్రిగారికి ఫోన్ చేసేసావా. ఫోన్‌లో మంత్రిగారి చిన్నవాక్యం చెవిలో పడింది. 'గులాబ్ చంద్‌గారూ, ఇప్పుడు పార్టీ ముఖ్యమైన సమావేశం నడుస్తోంది. ఇది రాత్రి పొద్దుపోయే దాకా ఉంటుంది. ఉదయం కలుస్తాను'

మర్నాడు ఉదయం గులాబ్ చంద్ టిఫిన్ చేస్తుండగానే మంత్రి ఫోన్ చేసాడు. 'హలో గులాబ్ చంద్‌గారూ, నేను మీ కోసం ఆశగా ఎదురు చూస్తున్నాను.. త్వరగా రండి'

మంత్రిగారి ఫోన్ విని గులాబ్ చంద్ వేగంగా టిఫిన్ చేసి, వేడి వేడి టీ తాగేశాడు. ఎంతో ఉత్సాహంగా ఉన్న బట్టలు కూడా మార్చుకోకుండా అలాగే మంత్రిగారి ఇంటికి బయల్దేరాడు.

'కూటమి సంస్కారం' పదం ఆయన్ను ఇప్పటికి కూడా తొలుస్తూనే ఉంది. 'పదహారు సంస్కారాలు' తర్వాత ఈ 'పదిహేడో కూటమి సంస్కారం' ఎప్పటి నుంచి ఎలా వచ్చింది? కొత్తతరం సినిమా వాళ్లు పాతతరం సినీ గీతాలను 'రీమిక్స్' చేసి మోడ్రన్‌గా మార్చినట్లు 'పదహారు సంస్కారాల'ను రీమిక్స్ చేసి మోడ్రన్‌గా మార్చేస్తున్నారా ఏమిటి?' అనుకున్నాడు. ఇదే గందరగోళంలో గులాబ్ చంద్ మంత్రిగారి ఇంటిదాకా వెళ్లాడు. అక్కడ మంత్రి తలుపు దగ్గరే నిలబడే కొందరు పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్నాడు.

గులాబ్‌చంద్‌ను చూడగానే మంత్రి గారు కార్యకర్తలకు వీడ్కోలు పలికి వారిని ఇంట్లోకి తీసుకెళ్లాడు.

ఆయన తన సతీమణికి వినిపించేలా 'చూడు, ఇవాళ మన ఇంటికి ఎవరొచ్చారో?' అన్నాడు.

సతీమణి కిచెన్ నుంచి బయటికొచ్చి గులాబ్ చంద్‌ను చూడగానే చాలా సంతోషించి 'ఇన్నిరోజులు ఎక్కడికెళ్లారు. గులాబ్ చంద్‌గారూ? మేము మీ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నాం' అంది.

ఆమె ఇంకా ఏదో చెప్పబోతుండగానే గులాబ్‌చంద్ మధ్యలోనే జోక్యం చేసుకొని 'వదినగారూ నేను అయ్యగారికి ఒక ఫిర్యాదు చేద్దామని వచ్చాను. అది



చాలా పెద్దది. ఇంటికి వచ్చిన పెళ్లిపత్రిక చూడగానే.'

'వదిలెయ్యండి గులాబ్‌చంద్ గారూ' మంత్రి ఆయన మాటల్ని కట్ చేస్తూ 'నాకు తెలుసు. మీరు ఏ విషయంపై ఫిర్యాదు చేస్తున్నారో?' అన్నాడు.

ఈలోగా వదినగారు అంటే మంత్రిగారి భార్య ఆహారపానీయాలు తీసుకొచ్చింది.

వాటిని స్వీకరిస్తూ మంత్రిగారు చర్చ కొనసాగించారు. 'మొదట ఫిర్యాదు ఏమిటంటే ముందుగా పెళ్లి పత్రికను చూడగానే మీకు కోపం వచ్చి ఉంటుంది. ఇక రెండోది అమ్మాయి కుటుంబానికి ప్రతిపక్ష పార్టీ మాత్రమే గాక నాకు బద్ధ రాజకీయ శత్రువు కూడా. మీ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటుంది. అవునా, ఇదేగా నీ విషయం'

'విషయమేమిటంటే ఒకరోజు నా కాబోయే వియ్యంకుడైన ఎమ్మెల్యేగారు తన సన్నిహితుల ద్వారా మాటల్లో భాగంగా రాజకీయశైలిలో నాముందు ప్రతిపాదనలు పెట్టారు. 'నేను ఎమ్మెల్యే కూతురితో నా ఏకైకపుత్రుడు పెళ్లి చేస్తే ఎంపీగారు తన దగ్గరి ఎమ్మెల్యేలతో బేషరతుగా నాకు మద్దతు కల్పిస్తాడు. ఆతర్వాత ఆయన మా పార్టీలో తన పార్టీని కలిపేస్తాడు' అన్నాడు.

'నాకు తెలిసిందే కదా. మా పార్టీ మెజారిటీ లేక ఎన్నోకష్టాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. మా ప్రభుత్వ అధికార కూటమిలో ఎన్ని పొసగని ముడులు ఉన్నాయంటే ఒక ముడి విడిపోయినా ఎంతగా చెల్లా చెదురైపోతుందంటే భవిష్యత్తులో మళ్లీ కుర్చీపై కూర్చునే అవకాశం ఉండదు. ఇలాంటి తప్పని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వియ్యంకుడు మాకు మద్దతు పలుకుతున్నారు. అంతేగాక ఆయన పార్టీ మాపార్టీలో విలీనమైతే మాపరిస్థితి ఎంతో మెరుగుపడి కూటమిలో నాలుగు ముడులు విడిపోయినా, తెగిపోయినా ప్రభుత్వాన్ని నడపటంపై ఎలా దుష్ప్రభావం పడదు'

'మరో రహస్యం నేను నీ చెవిలో చెప్తాను. వెంటనే వీలు చూసుకుని సొంతపార్టీలో నేను లుకలుకలు సృష్టించి నేను ముఖ్యమంత్రినయ్యే ప్రయత్నంలో ఉన్నాను. ఈ రాజకీయ ఉపాయాలన్నీ దష్టిలో పెట్టుకుని ఆయన 'ఆఫర్' రాగానే వెంటనే సరేనన్నాను. ముహూర్తం ఖాయమైంది.

'కూటమి సంస్కారం... ఇదే పదం నీకు బాధ కలిగిస్తోంది కదా? ఈ వివాహం రాజకీయ నేపథ్యంలో జరగబోతోంది. ఇక్కడ ప్రతిక్షణం సొంత ప్రయోజనమే చూస్తుంటారు. నేటి మిత్రుడు రేపటి శత్రువు కావచ్చు. నేటి శత్రువు రేపటి మిత్రుడు కావచ్చు. ఈ పరిస్థితుల్లోనే ఈ బంధానికి అంగీకరించాము'

ఈ విషయాలన్నీ మనసులోకి రాగానే, 'పాణిగ్రహణ సంస్కారం' స్థానంలో 'కూటమి సంస్కారం' అనే పదాన్ని చేర్చాను.

'కాబోయే వియ్యంకుడు కూడా ఈ సంబంధాన్ని రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే కుదుర్చుకున్నాడు. నేతలపై నమ్మకం ఏముంది? పనైపోతే ఎప్పుడైనా ముఖం తిప్పేస్తారు? ఎవో కొత్త షరతులు పెట్టేస్తారు. ఇవన్నీ ఆలోచించాకే 'కూటమి సంస్కారం' పదాన్ని ఉపయోగించాను'

'ఎంపీ గారు ఒక షరతుపెట్టారు. నేను అతని కూతురితో నా కొడుకు వివాహం చేస్తే మొదట ఆయన తన పార్టీ ఎమ్మెల్యేలతో బేషరతుగా మా పార్టీకి మద్దతు తెలుపుతారు'

'అంతేగాక వీలు దొరకగానే తన పార్టీలో విలీనం చేస్తారు. ఒకవేళ ఆయన మామూలుగానే ఈ బంధం కుదుర్చుకోవాలనుకుంటే నేరుగా నాతో చెప్పేవాడు. రాజకీయం, బంధుత్వం వేరు వేరుగా ఉండేవి. బంధుత్వాలకు రాజకీయంతో జోడించటమే సరికాదు. మామూలు రీతిలో నేను ఈ సంబంధాన్ని తిరస్కరించొచ్చు. కానీ ఈ తరహా బంధాన్ని ఎలా వ్యతిరేకించగలను.

ఇక బంధాల రాజకీయం గురించి మాట్లాడదాం. వివాహమైపోయాక ఆయన పైనుంచి మద్దతు ఎలాగూ తెలుపుతుంటాడు, కానీ విలీనం విషయాన్ని సరైన సమయం రాలేదంటూ తిరస్కరించటం లేదా నేను ముఖ్యమంత్రి నయ్యాక నా సన్నిహితులను నెట్టేసి అతని ఎమ్మెల్యేను పెద్ద పదవిలో కూర్చోబెట్టాలనీ కోరవచ్చు. ఇలాంటి పరిస్థితి రానిచ్చినా ఆయన నన్ను విశ్రాంతిగా ఉండనివ్వడు. ఎప్పుడూ మద్దతు వెనక్కి తీసుకునే బెదిరింపులతో కొత్త కొత్త షరతులు నాతో అంగీకరింప చేస్తాడు'

'ఇలాంటి పరిస్థితిలో ఏం చేయాలి? ఇలాంటి లొసుగులన్నీ తప్పించుకోటానికే 'కూటమి సంస్కారం' అని రాయించాను'

'హిందూ ధర్మంలో 'పాణి గ్రహణ సంస్కారం' అయిన తర్వాత సులభంగా బంధం తెంచుకోలేరు. భవిష్యత్తులో ఒక ఎమ్మెల్యేగారి కపటబుద్ధి బంధం తెంచుకోవటం గురించి ఆలోచిస్తే వరకట్నం పేరుతో వేధించే కత్తి సులభంగా నా గొంతు కోసేసుంది. మనసు చంపుకొని వియ్యంకుడి తలతిక్క షరతులన్నీ అంగీకరించాల్సి వస్తుంది. కానీ 'కూటమి సంస్కారం'లో ఇలా అస్సలు జరగదు'

'రాజకీయంలో వేర్వేరు పార్టీల పొసగని కూటమి ఎప్పుడు కలిసింది? ఎప్పుడు తెగిపోయిందనేది లెక్క. ఈ కూటమి చేర్పులు, తెగతెంపులను మన రాజ్యాంగం మౌనంగా ఉంటే చట్టాలు దీనంగా చూస్తున్నాయి'


'ప్రస్తుతం మా పార్టీ ప్రభుత్వం నడుస్తోంది. రేపు ఉదయం ఫలానా ప్రతిపక్ష పార్టీ అధికారం చేపట్టిందని ప్రధాన వార్తలు రావచ్చు.

'ఇప్పుడు గనక రాజకీయంలో 'కూటమి' పదం వాడకపోతే అధికారం మార్పుచేర్పులు ఇంత సులభంగా జరగవు, చట్టం అనుమతులే ఇవ్వదు'

'సరిగ్గా ఇలాంటిదే 'కూటమి సంస్కారం' దాంపత్య జీవితంలో ఉంటూ ఎప్పుడు 'ఈ సంస్కారం' దాంపత్యం నుంచి వేరైనా, దాని మీద చట్టం, సమాజం, ప్రభుత్వం ఎలాంటి బంధనాన్ని విధించ లేవు. కానీ పాణి గ్రహణ సంస్కారం'లో అన్నీబంధనాలే. మతం, సమాజం, చట్టం అన్నీ 'పాణి గ్రహణ సంస్కారం'ను ఆడిస్తుంటాయి'

'ఇప్పుడు గనక ఎమ్మెల్యే వియ్యంకుడు పార్టీ మద్దతు వెనక్కి తీసుకునే సూచన భవిష్యత్తులో ఏమాత్రం ఇచ్చినా అతని అస్త్రాన్ని తిరిగి అతనిపైనే ప్రయోగిస్తూ 'కూటమి సంస్కారం'ను చెదరగొట్టి, తెంపేస్తానని హెచ్చరిస్తాను.

ఇదెలాంటి ఆయుధమంటే దీని ద్వారా ఎమ్మెల్యే వియ్యంకుడిని జీవితాంతం ఆలోచించవచ్చు. మౌనంగా ఉంటూ మద్దతివ్వటం అతడికి తప్పనిసరైపోతుంది'. ముఖ్యమంత్రి అయ్యాక నేను 'కూటమి సంస్కారం'కు చట్టసభలో బిల్లు పెట్టించి అధికార ముద్ర వేయిస్తాను' అన్నాడు. తన మిత్రుడు రాజకీయ తెలి విని చూసి గులాబ్ చంద్ మరేమీ మాట్లడ లేక ఇంటికి తిరిగి వెళ్లిపోయాడు. ●




# ఊహించని మలుపు

సుమేర్ జైన్ నిశ్చల్

'నువ్వు ఏమేమి పనులు చేయగలవు?' కేదార్‌నాథ్‌పెద్ద కూతురు సుష్మా పనికోసం వచ్చిన అమ్మాయిని అడిగింది.

సుష్మా ఉధమ్‌పూర్ నుంచి తన నాన్నగారి బాగోగులు తెలుసుకునేందుకు వచ్చింది.

ఇద్దరు కూతుళ్ళ వివాహాలైపోయాక కేదార్‌నాథ్ ఒంటరై పోయాడు. భార్య ఏడాది క్రితమే చనిపోయింది. పెద్ద కొడుకు జౌన్‌పూర్‌లో ప్రభుత్వాధికారి.

నాన్నగారి సంరక్షణ కోసం రోజంతా ఇంట్లో ఉండి ఇంటి పనులన్నీ చేయగలిగే ఒక అమ్మాయి కావాలి.

'నేను అన్నిపనులు చేయగలను అక్కా. ఊడ్చి తుడవటం నుంచి వంట చేయటం వరకు అన్నిపనులు చేస్తాను' రెప్పలు వాలుస్తూ చెప్పింది ఆ అమ్మాయి.

'ఎవరితో మాట్లాడుతున్నావు సుష్మా?' కేదార్‌నాథ్ తన వదులుగా ఉన్న బొజ్జపై వేలాడే జంధ్యాన్ని చేతితో తిప్పుతూ అడిగాడు. ఆయన ఇప్పుడే స్నానం చేసి వచ్చాడు. అతని బట్టతల నుంచి నీళ్లు కారుతున్నాయి.

'ఒక అమ్మాయి నాన్నా. ఇంటి పనుల కోసం వచ్చింది. సరేనంటే పనిలో పెట్టేసుకుందాం' సుష్మా నాన్నగారి వైపు చూస్తూ చెప్పింది.

కేదార్‌నాథ్ ఆ అమ్మాయి వైపు చూసి ఆలోచనలో పడ్డాడు. 'మంచి ఇంటి అమ్మాయిలాగే ఉంది. ఏదో తప్పని పరిస్థితుల్లో పని అడిగేందుకు వచ్చినట్లుంది. అయినా ఈ రోజుల్లో దొంగతనాలు బాగా జరుగుతున్నాయి. అందుకే పూర్తిగా విచారణ చేసాకే పనిలో పెట్టుకుందాం'

'బేబీ, ఆమెది ఏ కులమో అడుగు?' కాసేపటి తర్వాత పలికాడు కేదార్‌నాథ్.

'ఓయ్, మీది ఏ కులం?' సుష్మా నాన్నగారి ప్రశ్నను అమ్మాయికి వేసింది.

'నాకు తెలియదు. అమ్మను అడిగి చెబుతాను. అమ్మ నా పేరు బేళా అని పెట్టింది' అని అమ్మాయి ప్రతి ప్రశ్నలకు చురుగ్గా జవాబు చెబుతోంది.

'సరే రేపు మీ అమ్మను తీసుకురా' అంది సుష్మా.

'అలాగే అక్కా, నేను రేపు ఉదయమే మా అమ్మను తీసుకొని వస్తాను' అని చెప్పి బేళా అక్కడి నుండి వేగంగా వెళ్లిపోయింది.

'అమ్మా, నాకు పని దొరికింది' సంతోషంగా కేకలేస్తూ బేళా తల్లి రాధికను చుట్టేసి 'సుష్మా అక్క చాలా మంచిది' అంది.

బేళా పుట్టిన తర్వాత రాధిక తన ఊరు వదిలేసి నగరానికి వచ్చేసింది. పాపను పోషించడానికి ఆమె చాలా కష్టాలు పడింది. ఆమె ఇతరుల ఇళ్లలో ఊడ్చటం, ఉతకటం తదితర పనులన్నీ చేసేది. అప్పుడే ఆమెకు బేళాను పెంచేంత ఆదాయం వచ్చేది.

రాధిక గర్భంతో ఉన్నప్పుడే గ్రామంలో విపరీతంగా నిందలు మోయాల్సి వచ్చింది. అయినా ఆమె ధైర్యం వీడలేదు. కడుపులో పెరుగుతున్న బిడ్డకు జన్మనివ్వాలని గట్టిగా సంకల్పించుకుంది.

'అరే ఇది ఎవరి బీజాన్ని కడుపులో వేసుకొని వచ్చింది? చెప్పవేమిటే దరిద్ర మొహమా ? కనీసం బిడ్డ తండ్రి పేరైనా చెబితే మేము శిశువు హక్కుల కోసం పోరాడతాం' రాధిక తల్లి ఆమెను తీవ్రంగా కొడుతూ అడిగింది.

దెబ్బలు తిన్నాక కూడా రాధిక తన తల్లికి ఏమీ చెప్పలేదు. ఎందుకంటే అతడు ధనవంతుడు. సమాజంలో అతనికి పెద్ద హోదా ఉంది. అంతేగాక రాధిక దగ్గర ఎలాంటి రుజువు కూడా లేదు. దీంతో అతడు వివాహితుడు, ఒక బిడ్డకు తండ్రి అని ఏ ముఖంతో చెప్పగలదు?

'ముందే మనం పేదలం... పైగా పెళ్లి కాకుండా తల్లి అయ్యిందని కళంకం... ఇప్పుడు మనం ఎంత మందికి జవాబు చెప్పగలం? ఎంతమంది నోరు మూయించగలం' రాధిక తల్లి ఆగ్రహంతో అంటోంది.

'ఏం ఆలోచించావ్ నువ్వు. వెళ్తావా తీసేయించు కోడానికి?' తల్లి ఆమె జట్టు మెలిపెడుతూ అడిగింది.

'లేదమ్మా నేను ఎక్కడికీ వెళ్లను. నేను ఈ బిడ్డకు జన్మనిస్తాను. కావాలంటే నన్ను చంపేయండి. కానీ నేను బతికుండగా ఈ శిశువును చావనివ్వను' రాధిక ఏడుస్తూ తల్లికి చెప్పింది.

తల్లిమాటలతో విసిగిపోయిన రాధిక వారికి చెప్పకుండానే నానమ్మ, తాతయ్యల దగ్గరికి వెళ్లిపోయి అక్కడ అన్ని విషయాలు చెప్పింది.

రాధిక మాటలు విని నానమ్మ కరిగి పోయి గ్రామస్తుల నిందలు పట్టించు కోకుండా ఆమెకు అండగా నిలిచేందుకు సిద్ధపడింది.

రాధిక తల్లి, నానమ్మలకు అసలు ఆమె ఏం కోరుకుంటోందో అర్థం కాలేదు.

బిడ్డను కనాలన్న కోరిక వెనుక ఆమె ఉద్దేశం ఏమిటి?

'అమ్మా, వెళ్దామా వద్దా? ఉదయమై పోయింది' బేళా పొద్దున్నే తల్లిని నిద్ర లేపుతూ అంది.

'అవునమ్మా, వెళ్దాం. ముందుగా నువ్వు తయారవ్వు. ఆ తర్వాత నేను కూడా రెడీ అవుతాను' అనేసి రాధిక వేగంగా తయారవసాగింది.

సుష్మా తలుపు తెరచి వారిద్దరినీ లోనికి పిలిచింది. కేదార్ ఇంకా నిద్ర పోతూనే ఉన్నాడు.

'బేళా అమ్మవు నువ్వేనా?' సుష్మా రాధికవైపు చూస్తూ అడిగింది.

'అవునమ్మా, నేనే' రాధిక జబాబిచ్చింది.

'నీ కూతురు తెలివైనదే అనిపిస్తుంది. ఇంటి పనంతా చేయగలదా?'

రాధిక వెంటనే జవాబిస్తూ 'బాగా చేస్తుందమ్మా, నేను దానికి అన్ని పనులు నేర్పించాను' అంది.

'మరైతే పనిలో పెట్టేసుకుంటాం. రోజంతా ఇక్కడే ఉంటుంది. కావాలంటే రాత్రి ఇంటికి వెళ్లొచ్చు'

సుష్మా బేళాకు నెలకు 500 రూపాయలు ఇస్తానని చెప్పింది.

'ఎవరొచ్చారమ్మా, ఉదయాన్నే ఎవరితో మాట్లాడుతున్నావు?' కేదార్‌నాథ్ ఆవలిస్తూ లేచి అడుగుతున్నాడు.

'ఎవరూ లేరు నాన్నా, పని చేసే అమ్మాయి వచ్చింది. ఆమెతోనే మాట్లాడుతున్నాను' జవాబిచ్చింది సుష్మా.

కేదార్ నాథ్ బయటికివచ్చాక రాధికపెద్ద కొంగు తొలగించేసరికి సుష్మాకు విచిత్రంగా అనిపించింది.

'సరేనమ్మా, ఇక మేము వెళ్తాం' లేస్తూ చెప్పింది రాధిక.

'సరే, రేపటి నుంచి నీకూతుర్ని పంపించు' సుష్మా మాట ఖాయం చేసి బేళాని రమ్మని చెప్పింది.

రాధిక ఊరటగా గాలి పీల్చుకుంది. ఎన్నో ఏళ్లుగా తన మదిలో నాటుకున్న వ్యాకులత నుంచి విముక్తి పొందే సమయం వచ్చిందనుకుంది.

సుష్మాకు కూడా తండ్రిని చూసుకునేందుకు ఒక మంచి అమ్మాయి దొరికినందుకు సంతోషించింది. ఆమె మర్నాడే అత్తారింటికి వెళ్లిపోయింది.

'ఏయ్ పిల్లా కొంచెం నా ఒళ్లు మాలిష్ చెయ్యి బాగా నొప్పి పెడుతోంది' బాదం నూనె సీసాను చేతిలో పెట్టి చెప్పాడు కేదార్‌నాథ్ . బేళా అతని అర్ధ నగ్నదేహాన్ని మాలిష్ చేయటం మొదలు పెట్టింది.

'నీ బుగ్గలు బాగా లావెక్కాయి. ఏ తినిపిస్తుంది మీ అమ్మ?' కేదార్‌నాథ్ ఒంటరితనాన్ని వాడుకుంటూ అడిగాడు.

'అమ్మా' బేళా కేకేసి తల్లిని పిలిచింది. రాధిక అక్కడే ఉంది.

'సిగ్గుగా లేదా కేదార్' అంటూ రాధిక తలుపు తెరుస్తూ 'నా బిడ్డ మీదనే మలిన చేష్టలా ? బేబీ దూరం జరగమ్మా అక్కడి నుంచి' అంది.

రాధిక ఇంకా ఆగకుండా 'అవును. కేదార్‌నాథ్, సంవత్సరాల క్రితం నువ్వు నాపై చేసిన చెడుపనికి ప్రతిఫలమే ఈ బేళా.

నువ్వు రాధిక మౌనంగా కూర్చుండి పోయిందన్నావు. కానీ నేను దీనికి జన్మనిచ్చి నీ దాకా పంపించాను'

'ఇదంతా నేను ఆలోచించి రూపొందించిన పథకం. నీ చేష్టల్ని నీ కూతురు కళ్లతో చూడాలని ఇలా చేసాను' అంది.

కేదార్ నాథ్ ఒక అపరాధిలా తలదించుకుని అన్నీ వింటున్నాడు.

రాధిక మాట్లాడటం ఆపలేదు. 'అవును కేదార్, ఇప్పటికీ నీ తల నుంచి కామ భూతం దిగిపోలేదు. ఇదిగో నీకూతురు కళ్లముందే ఉంది. తీసుకో, ఆమె మానాన్ని కూడా తీసేయ్. నీ కోరిక తీర్చుకో'

'నేను కూడా సంవత్సరాల క్రితం నీ కామానికి బలయ్యాను. అప్పట్లో నేను మానాన్ని కాపాడుకోవడానికి ఎంతో విలవిల్లాడాను. అయినా నువ్వు నన్ను వదల్లేదు. నేను అప్పుడే జవాబు చెప్పేదాన్ని కానీ అమ్మగారు నా కాళ్లు పట్టుకున్నారు. అందుకే మౌనంగా ఉండిపోయాను'

'నీ చేష్టల గురించి బేళా నాకు ముందే చెప్పటం మంచిదైంది. ఇప్పుడు బంతి నా చేతిలో ఉంది'

'ఏమంటావ్ కేదార్, కేకలేసి జనం ముందు నీ సిగ్గు తీసేయనా?' రాధిక అదుపు కోల్పోయి ఆగకుండా మాట్లాడుతోంది.

కేదార్ నాథ్ ఏమీ మాట్లాడలేకపోయాడు.

పరువు బజారున పడుతున్న పరిస్థితికి తట్టుకోలేక ఇంటి మీదికి పరుగు తీసి అక్కడి నుంచి దూకి జీవితాన్ని అంతం చేసుకున్నాడు. ●


DELHI PRESS

NOW YOUR FAVOURITE MAGAZINE GOES DAILY

# Grihshobha Digital



Log on to www.grihshobha.in

There is always more to Grihshobha to be enjoyed anytime of the day. Log on and join the world of Grihshobha as it showcases content that you find relevant and interesting.

Videos | Fashion tips | Recipes | Health | Society | Much more everday......

गृहशोभा

You can also connect with us on https://www.facebook.com/GrihshobhaMagazine
For print subscription call our toll free 1800 103 8880 or log on http://www.delhipress.in/subscribe
For digital edition click on estore.delhipress.in



# తల్లి సాహసం

'చూడు, పాప పెరుగుతోంది. ఈమెకు నీ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఆయాలు, నౌకర్ల మీద నమ్మకం పెట్టుకుని పిల్లలను వారి దగ్గర పెంచడం బాగుండదు' తల్లి ఆమెకు నచ్చజెపుతోంది.

'అల్లుడుగారు సింగపూర్ వెళుతున్నాడు. ఇలాంటి సమయంలో నువ్వు ఉద్యోగానికి వెళితే పిల్లల ఆలనా పాలన సరిగ్గా ఉండదు. అయినా కూడా నీకు ఇప్పుడు ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏముంది. అల్లుడుగారు కూడా బాగా సంపాదిస్తున్నాడు. నీకు సొంత ఇల్లు ఉంది. సొంత వాహనం ఉంది' అంది ఆమె.

'నువ్వు నన్ను ఉద్యోగం వదిలేయమని స్పష్టంగా ఎందుకు చెప్పవు. నువ్వు కూడా పాత జమానా మాటలు మాట్లాడుతున్నావమ్మా' వనిత విసుక్కుంటూ చెప్పింది.

'ఇంత కష్టపడి, ఖర్చు పెట్టి నేను నా చదువు పూర్తి చేసాను. అదంతా నాశనం చేసుకోవాలా నేను. నువ్వు నా దగ్గర ఉండి పాపను చూసుకోలేకపోతే స్పష్టంగా చెప్పు. మా అత్తగారు కూడా వంకలు చెబుతుంటుంది. ఇప్పుడు ఇది నా విషయం కాబట్టి నేనే పరిష్కరించుకుంటాను. ఖుంగీకి నేను మొత్తం అర్థమయ్యేలా చెప్పాను. ఆమె ఇక్కడే నాతోపాటు ఉండడానికి ఒప్పుకుంది' అని చెప్పింది.

'అలాంటి విషయమేదీ లేదు వనితా...' తల్లి ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చేసింది.

'ఇప్పుడు మా వయసైపోయింది. మా శరీరాన్ని మేము చూసుకోలేనప్పుడు ఇక మేము ఇతరులను ఎలా చూసుకోగలం. వంద రకాల రోగాలు మా శరీరంలో ఉన్నాయి. అందుకే చెబుతున్నాం. పిల్లలని కేవలం తల్లి మాత్రమే చక్కగా చూసుకోగలుగుతుంది'

'నేను మళ్లీ చెబుతున్నాను. నేను ఇంత కష్టపడి చదువుకున్నాను. నాకు అతి కష్టంమీద ఈ ఉద్యోగం దొరికింది. దీని కోసం వేలమంది తిరుగుతుంటారు. నువ్వేమో ఈ ఉద్యోగాన్ని వదిలేయమంటున్నావు'

'నువ్వు అనుకున్నట్లు అమ్మ ఉద్దేశం అది కాదు' శేఖర్ మధ్యలో కల్పించుకుని చెప్పాడు. 'పాప ఇప్పుడు చాలా చిన్నగా ఉంది. అమ్మ తన పద్ధతిలో నచ్చచెబుతోంది. పాప అల్లరి కూడా బాగా పెరుగుతోంది. రెండేళ్ల వయసులో ఏమవుతుంది' అన్నాడు.

'నువ్వు కూడా ఉద్యోగం వదిలివేయమంటున్నావా, ఎంతైనా మీరు మగవాళ్లు' అంది వనిత.

'సరే నీకు నచ్చినట్లు చెయ్' అంటూ శేఖర్ అక్కడి నుంచి వెళుతూ 'ఎల్లుండి నేను సింగపూర్ వెళ్లాలి. నెలంతా ప్రోగ్రామ్ ఉంది. పాపకు మాత్రం ఏమీ కాకూడదు' అన్నాడు.

'అయ్యగారు, నేను పాపను చూసుకుంటాను' ఖుంగీ పాన్ నములుతూ మధ్యలోకి వచ్చి చెప్పింది. 'మేము కూడా మా పొట్ట పోషించుకోవాలి కదా' అని అంది.

'నీకు సింగారించుకోవడానికే సరిపోతుంది. మరి పాపను చూసుకుంటావా...' వనిత అత్త మధ్యలో వచ్చి చెప్పింది.

'మాకేమైనా రోగాలు వచ్చాయా, పనికిరాకుండా పోయామా. ఇంట్లో వంద రకాల పనులు ఉంటాయి. అన్ని రకాలుగా మేం ఫిట్‌గా ఉన్నాం. ఒక పాప ఒక్కతే లోటు. అది కూడా పూర్తయ్యింది. మాకింకా ఏం కావాలి?' అని అంది.

'చూడక్కా, మీరే దీనికి నచ్చజెప్పండి. ఇప్పటి పరిస్థితిలో ఈమె ఉద్యోగం వెలగబెట్టాల్సిన అవసరముందా...' అని ఆమె వనిత తల్లివైపు వకాల్తా పుచ్చుకుంది.

'4 సంవత్సరాలు ఉద్యోగం చేసావు. ఇప్పుడు వదిలేసి హాయిగా ఇంట్లో ఉండు' అని అంది.

'ఇప్పుడు నేను మీతో ఏమీ మాట్లాడను. నేను స్పష్టంగా చెబుతున్నాను. నేను ఉద్యోగం విడిచి పెట్టేదాన్ని కాదు. నాకు కూడా నేను నచ్చినట్లుగా జీవించే హక్కు ఉంది. నాకు కూడా స్వేచ్ఛ కావాలి. నేను సాధారణ ఆడపిల్లల మాదిరిగా ఉండలేను' అని చెప్పింది వనిత.

'నాకు కూడా పని, డబ్బులు కావాలి అమ్మగారూ' ఖుంగీ పళ్లు ఇకిలించుకుంటూ చెప్పింది. 'మీరు నిశ్చింతగా ఉండండి. పని చేసుకోండి. నేను కూడా రెండు రొట్టెలు తిని ఇక్కడే పడి ఉంటా. ఇల్లు, పాపను చూసుకుంటా' అని అంది.

'ఖుంగీ నాకు నీపై పూర్తి నమ్మకం ఉంది' వనిత నవ్వుతూ చెప్పింది. 'వీళ్లు పాత జమానా మనుషులు. భవిష్యత్ గురించి ఏం ఆలోచిస్తారు. నాకు చదువు ఉంది. దాంతో నాకు లాభం జరగాలి. ఆఫీసులో నాకు పేరు, గౌరవం రెండు ఉన్నాయి. పేరు సంపాదించడం ఎవరికి నచ్చదు' అని అంది.

'ఎక్కడి నుంచి వచ్చిందో ఈ ఖుంగీ, తెలియదు' వనిత తల్లి ఆమె అత్తతో చెప్పింది. 'అడ్రసు తెలియదు, ఉండేదెక్కడో తెలియదు. ఈవిడ గారి లక్షణాలు నాకు ఏమాత్రం బాగనిపించడం లేదు. ఏం నూరిపోసిందో తెలియదుగానీ ఈవిడగారు వనిత మతి పోగొట్టింది' అంది.

ఖుంగీ ఈ వీధిలో ఊడ్చే పని చేసేది. ఆమె వనిత ఇంట్లో కూడా పని మాట్లాడుకుంది. ఇప్పుడు ఆమె వనితకు నమ్మకస్తురాలుగా తయారైపోయింది. పని పేరుతో ఆమె ఎక్కువగా ఇక్కడే ఉంటూ వనితకి సానుభూతి పరురాలుగా మారిపోయింది. వనితకు ఆమె దొరకడం సంతోషంగా ఉంది.


ఇంట్లో వృద్ధాప్యానికి చేరిన అత్త మామలు ఉన్నారు. కానీ వారు తమకున్న రోగాల కారణంగా ఎక్కువగా నడవలేరు. తిరగలేరు. శేఖర్ తను పని చేసే సంస్థలో ముఖ్యమైన ఇంజనీరు. సింగపూర్‌లో ఒక పేరున్న యూనివర్శిటీలో ఒక నెల రోజుల పాటు ముఖ్యమైన ట్రెయినింగ్ కోసం అతన్ని ఎంపిక చేసారు. ఈ ట్రెయినింగ్ పూర్తయ్యాక అతనికి డైరెక్టర్ పదవి ప్రమోషన్ రెడీగా ఉంది. కానీ అతనికి తన చిన్నారి పాపను వదలి వెళ్లడానికి మనసు ఒప్పుకోవడం లేదు.

అతడు ఆ పాపను చూసుకునేవాళ్లు ఎవరైనా ఉంటే బాగుండు అని అనుకున్నాడు. అందుకే వనిత తన తల్లిని ఇక్కడికి పిలిపించాలనుకుంది. కానీ వాళ్లమ్మ స్పష్టంగా తిరస్కరించింది. దాంతో వనిత నిరాశ పడిపోయింది. ఇప్పుడు ఆమెకు ఖుంగీ రావడంతో ఊరట లభించింది. అంతా సవ్యంగా నడుస్తుందని అనుకుంది.

పదకొండు రోజులు చక్కగా గడిచాయి. ఖుంగీతో పాప బాగా కలసిపోయింది. ఆమెకు తినిపించడం, తాగించడం, చూసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది లేదు.

ఒక రోజు సాయంత్రం వనిత ఆఫీసు నుంచి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా కనిపించింది.

చిత్రరంజన్ భారతి



మామూలుగా అయితే ఆమె ఇంటికి రాగానే పాప ఎగిరి గంతులేసుకుంటూ తన ముందుకు వస్తుంది. కానీ ఈ రోజు పాపగానీ, భుంగీ కానీ ఎవరూ కనిపించలేదు.

వనిత మామగారి గదిలోకి వెళ్లి తొంగి చూసింది. అక్కడ అత్తగారు కూర్చొని ఉంది. ఆమె మామయ్య అరికాళ్లకు నూనె రాస్తోంది.

'మీరు పాపను చూసారా?' వనిత అడిగింది. 'భుంగీ కూడా కనిపించడం లేదు' అని అంది.

'ఆమె తరచుగా పాపను తీసుకుని పార్క్‌లో తిరగడానికి తీసుకువెళుతుంది' అత్త చెప్పింది. 'వస్తుండొచ్చు' అని అంది.

వనిత చేతులు, ముఖం కడుక్కున్న తర్వాత దుస్తులు మార్చుకుని బయటకు వచ్చింది. ఇప్పటి వరకు వారి జాడే తెలియదు. మామూలుగా అయితే ఆఫీసు నుంచి రాగానే ఆమె పాపతో మాట్లాడి రిలాక్స్ అయ్యేది. ఈలోగా భుంగీ టీ, టిఫిన్ తయారుచేసి ఆమెకు ఇచ్చేది.

వనిత లేచి వంటగదిలోకి వెళ్లింది. టీ తయారుచేసి అత్తామామలకు ఇచ్చింది. తాను టీ కప్ పట్టుకుని డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్లి టీవీ ముందు కూర్చుంది.

కొద్దిసేపటి తర్వాత శేఖర్ నుంచి ఫోన్ వచ్చింది. యోగక్షేమాల గురించి మాట్లాడుకున్న తర్వాత శేఖర్ 'పాప ఎక్కడ ఉంది?' అని అడిగాడు.

'భుంగీ ఆమెను ఎక్కడికో తిప్పడానికి తీసుకు వెళ్లింది...' వనిత అతనికి ఊరట కలిగించింది.

'ఆమె వస్తూ ఉంటుంది' అని అంది.

బయట చీకటి కమ్ముకోసాగింది. ఇప్పటి వరకు భుంగీ విషయం ఏమీ తేలలేదు. పాప సంగతి తెలియలేదు. వనిత కంగారు పడిపోయి పచార్లు చేయసాగింది. ఇంట్లో అంతా నిశ్శబ్దం ఆవరించింది. బయట ఏమాత్రం అలికిడి వినిపించగానే అటువైపు పరుగెత్తి చూడటం మొదలుపెట్టింది.

ఇప్పుడు వనిత ఇరుగుపొరుగు వాళ్లని అడగాలి అనుకుంది. పాపను తీసుకుని భుంగీ ఎక్కడికైనా వెళ్లి కూర్చుందేమో అడుగుదామనుకుంది. ఇంతలో అకస్మాత్తుగా ఆమె ఫోన్ మోగింది.

వనిత వెంటనే ఫోన్ ఎత్తింది.

'మీ పాప మా ఆధీనంలో ఉంది...' అటువైపు నుంచి ఒక కర్కశమైన గొంతు వినిపించింది. 'పాపను క్షేమంగా తిరిగి ఇవ్వడానికి 30 లక్షల రూపాయలు సిద్ధం చేసి పెట్టండి. మేము మీకు 24 గంటల గడువు ఇస్తున్నాం' అని వినిపించింది.

'ఎవరు నువ్వు? ఎక్కడి నుంచి మాట్లాడుతున్నావ్. అయ్యో, మేము 30 లక్షల రూపాయల డబ్బు ఎక్కడి నుంచి తెచ్చివ్వాలి?' అంది వనిత.

'మమ్మల్ని పిచ్చివాళ్లని అనుకుంటున్నారా? 5 లక్షల నగలున్నాయి మీ దగ్గర. 10 లక్షల వాహనం ఉంది. మీ బ్యాంకు ఖాతాలో 7 లక్షల రూపాయలు అనవసరంగా పడి ఉన్నాయి. ఇంకా శేఖర్ ఖాతాలో 12 లక్షలు ఉన్నాయి. ఇంట్లో ఉన్న ముసలోడికి పెన్షన్ వస్తుంది. అతని దగ్గర కూడా రెండు మూడు లక్షలు ఉంటాయి'

'మేము ఎక్కువేం అడగడం లేదు. కేవలం 30 లక్షలే అడుగుతున్నాం. మీ పాప ప్రాణాల విలువ ఇంతకంటే తక్కువ ఉంటుందా...'

'ఇదిగో పోలీసులకు అసలు తెలియకూడదు. లేకపోతే మీరే అర్థం చేసుకోవాలి' అని చెప్పి ఫోన్ కట్ చేసారు. వనిత 'హలో హలో' అంటూ ఉండిపోయింది.

వనితకు భూమి గిర్రున తిరుగుతున్నట్లు అనిపించింది. దొంగలకు తన ఇంటి పరిస్థితి పూర్తిగా తెలిసింది. వారికి బ్యాంకులో దాచుకున్న రూపాయలు, నగలు తెలుసు. ఆమె వెంటనే తన తల్లిదండ్రులకు, కొంతమంది స్నేహితులకు కూడా ఫోన్ చేసింది.

చూస్తుండగానే ఇల్లంతా నిండిపోయింది. శేఖర్ స్నేహితుడు రాకేశ్ వనితకు సలహా ఇచ్చాడు. శేఖర్‌కి ఫోన్ చేసి మొత్తం విషయం చెప్పమన్నాడు. కానీ వనిత అతని ఆఫీసులో పని చేసే సుమంత్‌కి చెప్పింది. 'ఇక్కడ మాకు ప్రాబ్లమ్‌గా ఉంది. కాబట్టి అతన్ని డిస్టర్బ్ చేయడం మంచిది కాదు. మేం ఆడవాళ్లమైతే ఏంటి మేము మా ఆఫీసులో పెద్ద పెద్ద సమస్యలనే పరిష్కరిస్తుంటాం. ఇది కూడా మేమే పరిష్కరించాలి కొంచెం ఓపికతో పని చేసి ఈ సమస్య పరిష్కరించడం మంచిది' అని అంది.

'నా దృష్టిలో ఇదే మంచిది' రాకేశ్ అంగీకారం తెలియచేసాడు.

'అయితే ఇప్పుడు మనం ఏం చేయాలి?' వనిత తనను తాను బ్యాలెన్స్ చేసుకుంటూ 'ఇప్పుడు నాకు ఇదే కరెక్ట్ అనిపిస్తోంది' అంది.

ముందు మనం పోలీసులకు ఫోన్ చేసి మొత్తం విషయం చెప్పేద్దాం' సుమన్ చెప్పాడు. మన ఆఫీసు కరీంభాయికి పోలీసుల్లో ఒక ఇన్‌స్పెక్టర్ పరిచయమున్నాడు. అతని సహాయం మనకు లభిస్తుంది' అన్నాడు.

'అయితే ఫోన్ చేయండి అతనికి...' రాకేశ్ చెప్పాడు. 'అతని సహాయంతో మనం విషయం పోలీసులకు చేరవేయవచ్చు' అన్నాడు.

వనిత కరీం భాయికి ఫోన్ కలిపింది. అతడు అర్థరాత్రికి అక్కడికి చేరుకున్నాడు.

'నేను మా కజిన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అజమల్‌కి ఫోన్ చేసాను. అతడు వచ్చేస్తాడు' కరీంభాయి చెప్పాడు.

కరీంభాయి వనితకు ధైర్యం చెబుతూ 'మీరు విచారపడకండి. మీ కూతురును అజమల్ తొందరగానే వెతికి పెడతాడు' అన్నాడు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ అజమల్ వస్తూనే వనితతో కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు అడిగాడు. పనిమనిషి భుంగీ గురించి వివరాలు తెలుసుకున్నాడు. అన్ని పోలీసు స్టేషన్‌లకి సమాచారమందించాడు. ఎఫ్ఐఆర్ రాసిన తర్వాత అజమల్ 'వనితగారూ, ప్రస్తుతం ఇక్కడ ఒక రాకెట్ పని చేస్తూ ఉంది. ఇది వారు చేసిన పనే. మేము వారిదగ్గరికి వెళ్లవలసి ఉంది. సమస్య ఏమంటే దీనికి రాజకీయ మద్దతు ఉంది. అందుకే మేము ఊపిరి బిగబట్టి అడుగు వేయాలి. ఇప్పుడు మీరు ఇంటికి వెళ్లండి. ఎత్తుకు పోయిన వాళ్ళ నుంచి ఫోన్ వస్తే వారితో సీరియస్‌గా మాట్లాడండి' అని చెప్పాడు.

వనిత కంటికి నిద్ర లేదు. ఇంత పెద్ద దుర్ఘటన జరిగితే నిద్ర ఎలా వస్తుంది. రాత్రి ఎలాగో గడిచింది. ఇంత చిన్న పాప ఎక్కడ ఏ పరిస్థితిలో ఉందో. తెలియదు. అత్తామామలు కూడా ఏడుస్తూ ఏడుస్తూ సొమ్మసిల్లిపోయారు. తల్లి ఆమెను తిట్టడం మొదలుపెట్టింది. 'ఇప్పుడు చెయ్ ఉద్యోగం. నేను చెబుతూనే ఉన్నా. పిల్లల ఆలనాపాలనా తల్లి మాత్రమే బాగా చూస్తుంది. కానీ ఈమెగారికి సమాజంలో గౌరవం, హోదా మాత్రం కావాలి' అని అంది.

వనిత తన గదిలోకి వెళ్లి అటాచీ బయటకు తీసింది. అల్మారా తెరిచి డబ్బులు ఎన్ని ఉన్నాయో చూడటం మొదలుపెట్టింది. సరిగ్గా అప్పుడే ఆమె మొబైల్ మోగడం మొదలుపెట్టింది.

'ఏమైంది?'

'డబ్బుల ఏర్పాటు చేస్తున్నారా...?' అతడు అడిగాడు.

'నువ్వెవరు? తొందరగా చెప్పు. నేను అక్కడికి వస్తాను'

'ఇప్పుడే ఇంత తొందర ఎందుకు' అటువైపు నుండి నవ్వుతున్న గొంతు వినిపించి ఆగిపోయింది.

అకస్మాత్తుగా పోలీసు ఇన్‌స్పెక్టర్ అజమల్ ఆమె ఇంటికి వచ్చాడు. రెండోసారి అతడు ఆ భుంగీ ఫోన్, అడ్రసు విషయం అడిగేసరికి ఆమె భయపడిపోయింది.

'ఆమె ఈ వీధిలోనే చాలా ఏళ్లుగా ఉంటోంది' అని చెప్పింది.

'మీ దగ్గర ఉన్న ఆమె అడ్రసు తప్పు. సిటీలోని ఒక గుడిసెల బస్తీ అడ్రసు ఆమె ఇచ్చింది. అది నకిలీ. ఆమె ఇంకెక్కడో ఉంటోంది'

'ఇప్పుడు ఇది అద్దంలాగా స్పష్ట

మవుతోంది. ఈ అపహరణ వెనుక ఆమె హస్తం ఉంది. అందుకే దొంగలకు మీ నగలు, బ్యాంకు ఖాతాల వివరాలు పూర్తిగా తెలిసాయి'

పోలీసులు ఇప్పుడు తర్వాత పనిలో మునిగిపోయారు. వారు తమ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు.

నిముషాలు గంటలుగా, గంటలు రోజులుగా మారిపోతున్నాయి. పోలీసులు కూడా దగ్గరలో ఉన్న జిల్లాల్లో అడవులు, కొండల వరకు అంతా గాలించారు. రెండు రోజులు గడచిపోయాయి. ఇప్పటివరకు పాప ఆచూకీ తెలియలేదు.

సాయంత్రం సమయంలో వనితకు దుండగులు మళ్లీ ఫోన్ చేసారు. ఆమె వాళ్లనే తిట్టడం మొదలుపెట్టింది. 'నేను డబ్బులు ఏర్పాటు చేసి పెట్టుకున్నాను. మీరేమో అక్కడ ఇక్కడ తిరుగుతున్నారు. నేను సాయంత్రం సిటీ బార్డర్‌లో ఉన్న బాగాడియా టెక్స్‌టైల్ ఫ్యాక్టరీ దగ్గర కట్టిన అవుట్ హౌస్‌కి అటాచీ తీసుకుని వస్తాను. నాతోపాటు ఒక ఫ్రెండ్ ఉంటారు' అని చెప్పింది.

'ఇంకో విషయం. మీరు కూడా పోలీసులకు ఏమీ చెప్పకూడదు. మా కూతుర్ని వదిలేసి డబ్బులు తీసుకెళ్లాలి' అని అంది.

'అరే, పోలీసులకు ఏదీ చెప్పకూడదన్న మాట నాది'

'ఇంకొకటి నాకు కూడా నా గౌరవం ముఖ్యం. అందుకే చెబుతున్నాను'

సిటీలో ఆ ఏరియాలో ఒక పాత ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉంది. అందులో పాత బెల్లం తయారుచేసే ఫ్యాక్టరీలు ఉన్నాయి. వనిత తన వాహనం బయటకు తీసింది. సుమన్‌తో కలిసి అటాచీ తీసుకుని కూర్చుంది.

ఎన్నో ఎకరాల్లో విస్తరించిన ఆ ఫ్యాక్టరీలోకి ఎవ్వరూ వెళ్లరు. దానికి సరిగ్గా కింద నాలా ప్రవహిస్తోంది. వాళ్లిద్దరు ఒక గోడ అంచున కూర్చున్నారు. అక్కడి నుంచి నాలుగువైపుల అల్లుకుపోయిన తీగలు కనిపిస్తాయి.

అకస్మాత్తుగా అక్కడ ఉన్న ఫ్యాక్టరీలో ఒక బిల్డింగ్ లోపలి నుంచి ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చారు. వారి వెనుక పనిమనిషి ఝంగీ కూడా పాపతో కనిపించింది.

వాళ్లిద్దరిలో ఒకతని చేతిలో పిస్టల్ ఉంది. అతడు పిస్టల్ జేబులో పెట్టుకుంటూ 'ఇప్పుడు దీని అవసరం ఏమీ లేదు' అన్నాడు. అతడు అటాచీ తీసుకోవడానికి ముందుకెళ్లాడు.

అకస్మాత్తుగా కరెంట్ వేగంతో వనిత అతనికి అటాచీ ఇస్తూ గట్టిగా ఒక తోపు తోసింది. ఆ వ్యక్తి అటాచీతో పాటు నాలాలో పడిపోయాడు.

అతడు పడిపోవడం చూసి రెండో వ్యక్తి వెంటనే పరుగు అందుకున్నాడు. సుమన్ పరుగెత్తి పాపను పట్టుకున్నాడు. ఝంగీ ఆమెను వదిలేసి పరుగు అందుకుంది. వనిత, సుమన్ తొందరగా పాప కట్లు విప్పారు. పాప వారిని పట్టుకుని ఏడవసాగింది.

'మీరు నిజంగా అద్భుతం చేసారు వనితగారూ' పోలీసు ఇన్‌స్పెక్టర్ అజమల్ ఆమెను మెచ్చుకోవడం మొదలుపెట్టాడు. 'మాకు తెలుసు మీరు ఇక్కడికి వస్తున్నారని. మేము కూడా మిమ్మల్ని అనుసరించాం. ఇక్కడి వరకు వచ్చాం' అన్నాడు.

కొద్దిసేపట్లో నాలాలో పడి గాయపడ్డ ఆ దుండగుడు పోలీసులు రావడం చూసాడు. ఒక పోలీసు చేతిలో అటాచీ ఉంది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ అజమల్ అటాచీ తెరచి చూసాడు. అతడు నవ్వు ఆపుకోలేకపోయాడు. అటాచీలో పాత పుస్తకాలు, పత్రికలు న్యూస్‌పేపర్లు ఉన్నాయి. అంత పెద్ద అటాచీ సరిగ్గా పట్టుకోలేక ఆ వ్యక్తి వనిత ఒక్క దెబ్బతోనే నాలాలో పడిపోయాడు.

మీరు చేసిన ఈ సాహసంతో కేవలం మీ పాప మాత్రమే కాదు మాకు కూడా ఒక భయంకరమైన నేరస్థుడు దొరికాడు. ఇప్పుడు ఇతనితో మొత్తం నేరస్థులు దొరికిపోతారు. నేను మీ ధైర్యాన్ని మెచ్చు కుంటున్నాను. ఇప్పుడు మీరు మీ పాపను తీసుకుని ఇంటికి వెళ్లండి. మిగిలిందంతా తర్వాత జరుగుతుంది' అని చెప్పారు.

'అరే అన్నా, వనిత సాహస కార్యంలో మేము కూడా ఉన్నాం' కరీంభాయి చెప్పాడు.

'అయితే ఆఫీస్ ముఖ్యమైన ఫైళ్లు ఈమె దగ్గరికే వస్తాయి' అన్నాడు.

'వనిత ఒక తల్లి కూడా కరీంభాయి. ఒక తల్లి తన సంతానం కోసం సింహాన్ని కూడా వేటాడగలదు' సుమన్ చెప్పాడు. 'వనితా ఇప్పుడు ఇంటికి వెళ్లు. పాపకు సాంత్వన కలిగించి, నువ్వు కూడా రిలాక్స్ అవ్వు. తర్వాత పని పోలీసులు పూర్తి చేస్తారు' అని చెప్పాడు. ●



# ఎక్స్‌పోజర్ గాలిలో ఎత్తి వేయగలదు

## – గుల్కీ జోషి

టెలివిజన్ లైట్ కామెడీ షో 'మేడమ్ సర్'లో మనసు దోచే పోలీసు పాత్ర పోషించిన అందమైన నటి గుల్కీ జోషికి నిజ జీవితంలో ట్రెక్కింగ్, పారా గ్లైడింగ్ చేసే అలవాటు ఉంది. ఆమె జీవితం హాయిగా గడచిపోవాలని నమ్ముతుంది. కరోనాతో దెబ్బ తిన్న తర్వాత కూడా ఆమె ధైర్యంతో పనిచేసింది. ఆమె ఈ మహమ్మారి నుంచి అధిగమించింది.

గుల్కీ జోషి గడచిన దాదాపు 10 సంవత్సరాల నుంచి టెలివిజన్‌లో తన ప్రేక్షకులకు వినోదం పంచుతూ వస్తోంది. నెమ్మది నెమ్మదిగా సినిమాలు, వెబ్ సిరీస్‌ల వైపు కూడా ఆమె అడుగు పెట్టింది. ఆమెతో జరిపిన ఇంటర్వ్యూలోని కొన్ని ముఖ్యాంశాలు మీకు అందిస్తున్నాం.



మీ కుటుంబం గురించి కొంచెం చెప్పండి?

నేను ఇండోర్‌లో జన్మించాను. మా అమ్మానాన్నలు కూడా ఇండోర్ వాసులే. కానీ నా స్కూలు చదువు ఢిల్లీలో జరిగింది. ఎందుకంటే మేము ఢిల్లీకి షిఫ్ట్ అయ్యాం. మా అమ్మా, నాన్నలు ఇద్దరికీ హిందీ థియేటర్‌తో సంబంధం ఉంది. అందుకే నా బాల్యం నాటకాలు, వాటి రిహార్సల్ చూడటంలోనే గడచిపోయింది. అది నాపై లోతైన ప్రభావం చూపించింది. మా కుటుంబంలో ఎప్పుడూ నాటకాలు, సాహిత్యం, సినిమాల విషయాలు మాట్లాడుతుండేవారు. దీనికి సంబంధించిన వ్యక్తులు కలుస్తూ ఉండేవారు. ఈ వాతావరణం నాకు చిన్నప్పటి నుంచి ఎంతో సంతోషం కలిగించేది.

మీరు నటనలోకి ఎలా ప్రవేశించారు?

మా ఇంటికి థియే టర్‌కి సంబంధించిన వ్యక్తులు వస్తూపోతూ ఉండేవారు. నాటకాల గురించి మాట్లాడుతుండే వాళ్లు. అందుకే చిన్నప్పటి నుంచే నేను ఈ రంగంపై మొగ్గు చూపాను. నేను స్కూల్ లెవల్‌లో కూడా నాటకాలు, డిబేట్ లాంటి వాటిల్లో పాల్గొనే దానిని. నేను ముంబైలోని మీఠీబాయి కాలేజీకి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న డ్రామా టీమ్‌లో జాయిన్ అయ్యాను. దాంతో నా థియేటర్ ప్రయాణం మొద లైంది. చిన్నచిన్న పాత్రలు చేస్తూ రెండు న్నర సంవత్సరాల్లో నేను ఎన్నో నాటకాల్లో పాల్గొన్నాను. మా కాలేజీలో కూడా నేను పురస్కారాలు గెలుచుకున్నాను. ఆ సమ యంలో మా కాలేజీకి కొత్త నటుల ఎంపిక కోసం కొందరు వస్తుండేవారు. నేను ఎన్నో ఆడిషన్లు ఇచ్చాను. దాంతో నాకు 'క్రైమ్ పెట్రోల్' షోలో కొన్ని ఎపిసోడ్లు చేసే అవకాశం వచ్చింది. అలా నా యాక్టింగ్ కెరీర్ మొదలైంది.

మీకు ఏ టీవీ సీరియల్ గుర్తింపు తెచ్చి పెట్టింది?

నాకు మొట్టమొదటిగా టెలివిజన్ సీరియల్ 'ఫిర్ సుబహ హోగీ'తో గుర్తింపు లభించింది. ఇందులో నా యాక్టింగ్‌కి చాలా ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత వరుసగా పని చేయడం మొదలుపెట్టాను. 'నాదాన్ పరిందే ఘర్ ఆ జా', 'స్వాభిమాన్ : ఏక్ శృంగార్, 'పియా రంగ్‌రేజ్' లాంటివి నా ముఖ్యమైన టీవీ సీరియళ్లు. ఇటీవల నేను 'మేడమ్ సర్' చేసాను. ఇందులో నేను నటించిన 'హసీనా మాలిక్' పాత్ర నా ఆలోచనలకు దాదాపు దగ్గరగా ఉంది.

ఈమధ్య ప్రపంచ వ్యాప్తంగా కరోనా బాగా విస్తరించింది. ఒక కళాకారిణిగా మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి?

కరోనా ఉంటే కష్టాలు కూడా ఎక్కువ. కానీ టీమ్ స్పిరిట్ ఉంటే మొత్తం పని జరిగి పోతుంది. అందరూ ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పని కూడా బాగా జరిగింది.



సునీల్ శర్మ

గ్లామర్ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి కుటుంబ సహకారం ఎంత వరకు అవసరం?

కుటుంబ సహకారంతో, ఎంతో ఉపయోగం ఉంటుంది. మీరు ఎంతో ప్రేమ పొందుతారు. ఎంతో ఎక్స్‌పోజర్ అవుతారు. ఎంతో ఎత్తు ఎదగడానికి అవకాశాలు లభిస్తాయి. మీరు మిమ్మల్ని మీరు కోల్పోతారు కూడా. కానీ కుటుంబం మీతో ఉంటే, మీరు నేలపైన ఉండగలుగుతారు.

సినిమాల్లోకి వెళ్లే విషయంలో మీ ఆలోచన ఏమిటి?

సినిమాల విషయంలో నేను ఒకటే చెబుతాను. మంచి స్క్రిప్టు, మంచి కథ, మంచి రోల్ దొరికితే నేను తప్పకుండా చేస్తాను. మంచి సినిమా చేయాలి అని ప్రతి కళాకారుడికి ఒక కల ఉంటుంది. నేను కూడా అంతే. సరైన అవకాశం, సరైన రోల్ కోసం నేను ఎదురుచూస్తున్నాను.

ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో డ్రగ్స్, 'మీ టూ' ఉద్యమ విషయంలో ఒక పెద్ద దుమారు చెలరేగింది. దీనిపై మీ అభిప్రాయమేమిటి?

డ్రగ్స్ 'మీటూ' ఉద్యమం విషయంలో కామెంట్ చేయడానికి నేనిప్పుడు చాలా చిన్నదానిని. ఏదైనా తప్పు జరుగుతున్నప్పుడు, అది జరగకూడదు. కానీ నాకు ఈ రకమైన అనుభవం లేదు. కాబట్టి ఈ విషయంలో నేను ఏదైనా చెప్పడం తొందరపాటు అవుతుంది. నేను మంచి మనుషులతో, మంచి వాతావరణంలో పని చేసాను. ప్రతి షో మొత్తం ఒక కుటుంబంలాగా ఉంటుంది. అందుకే నాకు ఇలాంటి అనుభవం లేదు.

వెబ్ సిరీస్ 'భౌకాల్', 'నక్షా' చిత్రంలో పని చేసినప్పుడు మీ అనుభవం ఎలా ఉంది? మీకేమైనా కొత్త ఆఫర్‌లు వచ్చాయా?

'భౌకాల్' నా మొట్టమొదటి వెబ్ సిరీస్. ఇందులో పని చేస్తున్నప్పుడు చాలా మజా వచ్చింది. వెబ్ సిరీస్‌కి మాధ్యమం కూడా టెలివిజన్. కాబట్టి మనం టెలివిజన్ కోసం నటిస్తున్నట్లే యాక్టింగ్ చేయాల్సి వస్తుంది.

కానీ షూటింగ్ చేసే పద్ధతి కొంచెం వేరుగా ఉంటుంది. డెడ్‌లైన్ ఒత్తిడి ఉండదు. కాబట్టి మనం ఎంతో రిలాక్స్‌గా మంచి వాతావరణంలో పని చేయవచ్చు. 'నక్షా' విషయంలోనూ నేను ఇదే చెబుతాను.

మీ రాబోయే ప్రాజెక్టులు ఏమేం ఉన్నాయి?

ఇప్పుడు నా మొత్తం సమయం 'మేడమ్ సర్', 'భౌకాల్' షూటింగ్‌లో గడిచి పోతోంది. ఈ మధ్య నేను కొత్తగా ఎలాంటి ప్రాజెక్టు ప్లానింగ్ చేయలేదు.



# సల్మాన్ 'మాస్టర్' కావచ్చు



**ప్రస్తుతం** దక్షిణ భారత సినిమాలు బాగా హిందీ రీమేక్ అవుతున్నాయి. అందులో ఒక సినిమా 'మాస్టర్. ఇది కరోనా సమయంలో బాగా సంపాదించి పెట్టింది. ఇప్పుడు దాని హిందీ రీమేక్ చేస్తున్నారన్న మాటలు వినవస్తున్నాయి. దీనికి సల్మాన్‌ఖాన్‌ను మొదటి చాయిస్‌గా చెబుతున్నారు.

సల్మాన్‌ఖాన్ ఇప్పుడు కొన్ని ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్నాడు. కత్రినా కైఫ్‌తో 'టైగర్ 3' చిత్రం షూటింగ్ నడుస్తోంది. 'మాస్టర్' కూడా అతని చేతిలోకి వస్తే అది అతనికి మాస్టర్ స్ట్రోక్‌గా అవుతుంది.

# 'మోసగత్తె'గా శ్రద్ధాకపూర్

**అందమైన** హీరోయిన్ శ్రద్ధా కపూర్ సినిమా తెరపై 2-2 పాత్రలలో కనిపించడం మొదలుపెట్టింది. 1989లో వచ్చిన ఒక పాత చిత్రం 'చల్‌బాజ్' రీమేక్ ఇది. ఆ సినిమాలో శ్రీదేవి డబుల్ రోల్ చేసింది. ఆమెతోపాటు సన్ని డియోల్, రజనీకాంత్ హీరోలుగా నటించారు. ఆ సినిమాలో ఒక ముఖ్యమైన విషయం ఉంది. శ్రద్ధా కపూర్ తండ్రి శక్తి కపూర్ కూడా ఇందులో పని చేసాడు. శ్రీదేవి తన అసహ్యించుకునే పనులతో చాలా బాధ పెట్టింది. అయినప్పటికీ అతడు తన చిలిపి నవ్వులతో ప్రజలను నవ్వించాడు.

# కార్తీక్‌కి పనే పని



**ఈ ఏడాది,** కార్తీక్ ఆర్యన్‌కి సంతోషాలు తీసుకు రాబోతోంది. అతని చిత్రం 'ధమాకా' షూటింగ్ పూర్తయింది. అతడు 'భూల్ భులయ్యా 2'లో బిజీ కాబోతున్నాడు. ఇది పూర్తి కాగానే 'దోస్తానా 2' చిత్రం సిద్ధంగా ఉండబోతోంది. ఈ లిస్టు ఇంకా పూర్తి కాలేదు. అతనికి దక్షిణ భారత చిత్రం హిందీ రీమేక్ ఒకటి రాబోతుందని వినికిడి. అన్నింటికంటే పెద్ద వార్త ఏమిటంటే డైరెక్టర్ శరణ్ శర్మ కొత్త చిత్రంలో కూడా అతను కనిపించబోతున్నాడు. దీనిని కరణ్ జోహార్ నిర్మించనున్నారు. ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ఒక క్రికెటర్ పాత్ర పోషించనున్నాడు. త్వరలోనే అతడు ఈ చిత్రానికి సైన్ చేయనున్నాడు. ప్రేక్షకులకు వరుసగా 'ఫోర్లు' కొట్టి చూపించబోతున్నాడు. ●

ZEE LABORATORIES

కోట్ల మంది వాడుతున్నారు






ముడతలు | నల్లటి వలయాలు | మచ్చలు

# MYFAIR

రూపాన్ని తీర్చిదిద్దండి, చర్మాన్ని మెరిపించండి

- క్రీమ్
- సబ్బు
- ఫేస్ వాష్
- సన్ స్క్రీన్

సంపూర్ణ కాస్మెటిక్ శ్రేణి
అన్ని ప్రముఖ మందుల దుకాణాల్లో లభిస్తుంది.
9896134500

A Product of
**ZEE LABORATORIES LTD.**

Online Shopping:
www.myfair.in

రోగ నిరోధక శక్తిని పెంచుకోండి




# MultipreX™

క్యాప్సూల్స్, సిరప్,
ఓరల్ డ్రాప్స్, పౌడర్

**Multivitamin, Multiminerals & Antioxidants**

**Advanced Formula For**
**Strong Immunity**

ప్రతి రోజూ వాడండి
9896134500
అన్ని ప్రముఖ మందుల దుకాణాల్లో లభిస్తుంది.

వ్యాధి నిరోధకత పెంచుతాయి, విటమిన్స్ మరియు మినరల్స్ లోపాలను పూరించి రోగాల నుంచి రక్షిస్తాయి.

Licenced to Post Without Pre Payment (REGISTERED)RNI DELTEL/2003/9233DL(C)-14/1097/2021-23 Saras Salil (Telugu) May P.O. SRT Nagar, ND-55 Posting Dt. 27 to 03, Published on 15/4/2021 Pgs. 24

